RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 345 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 07, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## 13వతేదీ లోగా ఇంటర్ ఫలితాలు

- కసరత్తు చేస్తున్న బోర్డు అధికారులు

హైదరాబాద్,మే6,(ప్రజా మంటలు) : తెలంగాణలో ఇంటర్ ఫలితాలను మే 13వ తేదీలోపు ప్రకటిస్తామని బోర్డు అధికారులు ప్రకటించారు. ఎలాంటి టెక్నికల్ ఇష్యూ లేకుండా రిజల్ట్స్, క్రోడీకరణ, కోడింగ్ విధానాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఫలితాల వెల్లడికి సంబంధించిన కసరత్తును మే 8వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను బోర్డు ఆదేశించింది. మే 9వ తేదిన ఇంటర్ బోర్డు అధికారులు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో భేటీ కానున్నారు. అదే రోజున ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు జరిగాయి. 9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో ఫస్ట్ ఇయర్ కు సంబంధించి 4 లక్షల 82 వేల 677 మంది, సెకండియర్ కు సంబంధించి 4 లక్షల 65 వేల 022 మంది విద్యార్థులు ఎగ్జామ్స్ రాశారు. ఇందుకు సంబంధించిన స్పాట్ వాల్యుయేషన్ సైతం ఇప్పటికే పూర్తయింది.

# ఆనాడు కన్నీళ్లు..
# నేడు ఎక్కడ చూసినా నీళ్లే

- మహబూబ్‌నగర్ అంటే ఒకప్పుడు మైగ్రేషన్
- ఇప్పుడు మాత్రం ఇరిగేషన్‌గా మారింది
- తెలంగాణలో ఎక్కడ చూసినా అభివృద్ధి
- రేవంత్, బండి సంజయ్‌ల తీరుపై మండిపాటు
- పాలమూరుల సభలో కెటిఆర్ విమర్శలు



మహబూబ్‌నగర్,మే6,(ప్రజా మంటలు) :ఒకప్పుడు నెర్రెలు వారిన పాలమూరు నేల ఇప్పుడు పంటలతో కళకళ లాడుతోందని మంత్రి కేటీఆర్ అన్నారు. మహబూబ్‌నగర్ అంటే ఒకప్పుడు మైగ్రేషన్ అని ఇప్పుడు ఇరిగేషన్ గా మారిందన్నారు. పాలమూరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఐటీ టవర్‌తో పాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కె అంటే కాలువలు.. సి అంటే చెరువులు.. ఆర్ అంటే రిజర్వాయర్లు అని చెప్పుకొచ్చారు. పసిడి పంటలతో పచ్చబడ్డ పాలమూరుకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. బీఆర్ఎస్ అంటే.. భారత రైతు సమితి అని కూడా స్పష్టం చేశారు.అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని చూస్తే ప్రతిపక్షాల కు నోట్లో మాట రావడం లేదని విమర్శించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. సీఎం కేసీఆర్ పట్ల సంస్కారం లేకుండా.. మాట్లాడుతున్న నీచుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ బిచ్చగాళ్లలా అడుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలు చేశారు.పాలమూరు ఆశీర్వాదంతో ఎంపీగా గెలిపించిన కేసీఆర్.. పాలమూరు ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. పాలమూరు బిడ్డల ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. అభివృద్ధి జరుగుతుంటే విమర్శలు వస్తూనే ఉంటాయని.. అయినా సవాళ్లను దాటుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. వలసలకు అడ్డాగా ఉన్న పాలమూరు... ప్రస్తుతం పరిశ్రమలకు అడ్డాగా మారిందన్నారు. పాలమూరు - రంగారెడ్డి రిజర్వాయర్‌లతో పదిలక్షల ఎకరాలకు నీరు అందించబోతున్నా మని చెప్పారు. కేవలం మహబూబ్ నగర్ జిల్లాకే 33 టీఎంసీల నీటితో పాలమూరు కరువును కనుమరుగు చేస్తుందన్నారు. పాలమూరు -రంగారెడ్డి రిజర్వాయర్?కు జాతీయ హోదా కల్పిస్తామన్న ప్రధాని హామీ ఏమైందని ప్రశ్నించారు. బీజేపీకి ఎన్నికల సమయంలోనే దేవుళ్లు గుర్తుకు వస్తారని యెద్దేవా చేశారు. దేవుళ్ల పేరుతో మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కి ఒక్క అవకాశం ఇవ్వాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అంటున్నారని, 55 ఏళు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏంచేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రధాని మోడీ, బీజేపీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సొంత జాగాలో ఇళ్లు కట్టుకునే వారి కోసం రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని త్వరలో అందిచనున్నట్లు వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడే మాటల గురించి ఆలోచించకు. వాళ్ల గురించి ఆలోచించి జీవితంలో కొన్ని విలువైన సెకన్లను వృధా చేసుకోకు అని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మంత్రి కేటీఆర్ సూచించారు. నీ గుణం ఏందో, నీ కులం ఏందో, నీ మతం ఏందో, నీ ఆలోచన ఏందో అన్ని కూడా మనోళ్లకు తెలుసు. తప్పకుండా మీరంతా శ్రీనివాస్ గౌడ్ వెంట ఒక సైన్యంలా ఉండి రాబోయే ఎన్నికల్లో భారీ మిగతా... 2లో

## జవాన్ అనిల్‌కు కన్నీటి వీడ్కోలు...



- కుటుంబ సభ్యులు, గ్రామస్తుల రోదన
- అంత్యక్రియల్లో పాల్గొన్న గంగుల కమలాకార్,బండి, వినోద్

రాజన్న సిరిసిల్ల,మే6,(ప్రజా మంటలు): అమర జవాను పబ్బాల అనిల్ కుటుంబసభ్యుల రోదనలు, గ్రామస్థులు తల్లిదండ్రులు కన్నీరు పెడుతుండగా అంత్యక్రియలు ముగగిసాయి. జమ్మూకశ్మీర్ ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన పబ్బాల అనిల్ అంత్య క్రియల్లో హృదయవిదారక దృశ్యాలు చోటుచేసుకున్నాయి. జమ్మూ కశ్మీర్‌లో హెలికాప్టర్ కూలిన ఘటనలో మరణించిన తెలంగాణ జవాన్ పబ్బాల అనిల్(30) భౌతికకాయానికి స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ లో ఆర్మీ లాంఛనాలతో ఘనంగా మిగతా... 2లో

## పరిశ్రమలకు ఊతమిస్తేనే కొలువులు

- రాష్ట్రానికి సంపద సమకూరుతుంది
- అమర్ రాజాతో పదివేల మందికి ఉద్యోగాలు
- లిథియం ప్రాజెక్టుతో కాలుష్యం ఉండబోదు
- పరిశ్రమ రాకుండా దుష్ప్రచారాలు చేస్తున్నారు
- ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కెటిఆర్



మహబూబ్‌నగర్,మే6,(ప్రజా మంటలు) : పరిశ్రమలకు ఊత మిస్తేనే కొలువులు వస్తాయి..రాష్ట్రానికి సంపద వస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం సమీపంలోని దివిటిపల్లి వద్ద సుమారు 270 ఎకరాల్లో నిర్మిస్తున్న అమరరాజా లిథియం అయాన్ బ్యాటరీ కంపెనీకి మంత్రి కేటీఆర్ మిగతా... 2లో



## తెలంగాణ ఆకాంక్షలను తెబ్బతీసిన కెసిఆర్

- నిరుద్యోగులను నిండా ముంచారు
- ఉద్యోగ కల్పనపై డిక్లరేషన్ చేస్తాం
- ప్రియాంక గాంధీ ద్వారా ప్రకటన విడుదల
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు ఠాక్రే,ఉత్తమ్

హైదరాబాద్,మే6,(ప్రజామంటలు): ఉద్యోగ కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ ఆశలను నెరవేర్చలేదని ఏఐసీసీ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే విమర్శించారు. తెలంగాణ ఏర్పడితే ఆకాంక్షలు నెరవేరుతాయన్న ఆశలు గల్లంతయ్యాయని అన్నారు. తెలంగాణ నిరుద్యోగులను కెసిఆర్ వంచనకు గురిచేశారని మండిపడ్డారు. ఉత్తమ్ తదితరులతో కలసి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువత చాలా నిరుత్సాహంతో ఉన్నార న్నారు. ప్రియాంకా మిగతా... 2లో

## బిజెపి ప్రభంజనం గుర్తించిన సిద్దరామయ్య

- బాదామిని ఎందుకు వదిలారో అడగండి
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

బెంగళూరు,మే6,(ప్రజా మంటలు) : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత సిద్ధరామయ్యపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం విరుచుకుపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేస్తున్న మోదీ బాదామి నియోజకవర్గంలో మాట్లాడుతూ, ఈ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సిద్ధరామయ్య ఈ ఎన్నికల్లో ఈ స్థానాన్ని ఎందుకు వదిలిపెట్టారని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభంజనం గురించి ఆయన అర్థం చేసుకున్నారని, అందుకే ఈ నియోజకవర్గాన్ని వదిలిపెట్టారని వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతం లోని పేద ప్రజలు అన్ని రకాల సదుపాయాలను ఎందుకు కోల్పోయారో చెప్పాలని సిద్ధరామయ్యను అడగాలని ప్రజలను మోదీ కోరారు. సిద్ధరామయ్య ఈ నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిపోయారు. ఎందుకంటే ఆయనకు ప్రభం జనం ఎటు వీస్తోందో అర్థమైపోయిందని చెప్పారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వల్ల బాగల్‌కోట్ జిల్లాలో మిగతా... 2లో



## వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోను

- శరద్ పవార్ ప్రకటన



ముంబై,మే6,(ప్రజా మంటలు) : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న మరాఠా నేత శరద్ పవార్ వచ్చే 2024 ఎన్నికల్లో పోటీచేయబోనని ప్రకటించారు. శనివారం ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ పరిణామాల వెనుక ఉన్న కారణాలను వెల్లడించారు. ఇదే సమయంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని సంచ లన ప్రకటన చేశారు. కొత్త జనరేషన్‌కు బాధ్యత అప్పగించడానికి ఇదే సమయమని భావించడంతో నెల రోజుల నుంచి ఎన్‌సీపీ చీఫ్ పదవికి రాజీనామా చేయాలనే ఆలోచన చేస్తూ వచ్చినట్టు చెప్పారు. రాజీనామా విషయాన్ని నా సన్నిహితులతో చర్చిద్దా మని అనుకున్నాను. అయితే వాళ్లు ఒప్పుకోరేమోనని మిగతా... 2లో




## రామాలయ కల సాకారం చేసిన మోడీ

- బెళగావి ప్రచారంలో ప్రస్తావించిన అమిత్ షా

బెంగళూరు,మే6,(ప్రజా మంటలు) : అయోధ్యలో భవ్య రామాలయ నిర్మాణం జరగాలనే ప్రజల కలలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాకారం చేశారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో అయోధ్య రామమందిరం అంశాన్ని అమిత్‌షా ప్రస్తావించారు. అయోధ్యలో భవ్య రామాలయ నిర్మాణం జరగాలనే ప్రజల కలలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాకారం చేశారని బెళగవిలో శనివారంనాడు మిగతా... 2లో

## ప్రజానాడి




## గల్ఫ్ మృతుల భార్యలే ఎమ్మెల్యే అభ్యర్థులు

- రాజకీయ శక్తిగా గల్ఫ్ కార్మికులు
- భారీ నామినేషన్లకు సన్నాహాలు
- ఈసారి ఎన్నికల్లో గల్ఫ్ దెబ్బ గట్టిగానే
- 32 నియోజకవర్గాల్లో గల్ఫ్ అలజడి




హైదరాబాద్ మే 07 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) : గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల భార్యలు (గల్ఫ్ విడోస్) వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి గల్ఫ్ శ్రామికుల హక్కుల ఉద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. గల్ఫ్ రిటనీలు, గల్ఫ్ కార్మిక కుటుంబాల సంఖ్య అధికంగా ఉన్న 32 అసెంబ్లీ సెగ్మెంట్లలో 'గల్ఫ్ విడోస్'తో పాటు గల్ఫ్ బాధితుల కూడా భారీగా నామినేషన్లు వేయడానికి సిద్ధం అవుతున్నారు. ఈ ఆలోచన ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు దారితీయనున్నది.

### గల్ఫ్‌లో 1,800 మంది చనిపోయారు

సంవత్సరానికి 200 మంది చొప్పున గత తొమ్మిదేళ్లలో గల్ఫ్ దేశాలలో తెలంగాణ వలస కార్మికులు 1,800 మందికి పైగా చనిపోయారు. హైదరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ లో శవపేటికల





రవాణాకు అనుమతి ఇచ్చే రిజిస్టర్ ఇందుకు సాక్ష్యం.

గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తానని మాట తప్పినందుకు కేసీఆర్ పై గల్ఫ్ మృతుల కుటుంబాలు కోపంగా ఉన్నాయి. కరోనా కష్ట కాలంలో హోటల్ క్వారంటయిన్ పేరిట రూ.8 వేల చొప్పున వసూలు చేసినందుకు రాష్ట్ర మిగతా... 2లో

## జగిత్యాల జిల్లాలో మావోయిస్టుల అలజడి

- నాయకులకు, ప్రజాప్రతినిధులకు 'హెచ్చరిక లేఖలు' జారీచేసిన నక్సలైట్లు

జగిత్యాల మే 07 (ప్రజా మంటలు జిల్లా ప్రతినిధి): జగిత్యాల్ జిల్లాలోని భీర్‌పూర్ మండలంలో అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వైఖరి మార్చుకోవాలని మావోయిస్టుల పేరుతో హెచ్చరిక లేఖలు జారీ చేసినట్లు సమాచారం రావడంతో రాజకీయ వర్గాలలో ఆందోళన మొదలైంది. మావోయిస్టు అగ్రనేత కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ పేరుతో మావోయిస్టుల నక్సలైట్లు వార్నింగ్ లెటర్లు రాసి అటవీ భూములను ఆక్రమిస్తున్న తీరును సరిదిద్దుకోవాలని, లేకుంటే ప్రజాకోర్టుల్లో ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ప్రజాప్రతినిధులను హెచ్చరించినట్లు కథనాలు వచ్చాయి. యాదృచ్ఛికంగా, భీర్‌పూర్ మండల కేంద్రం మావోయిస్టుల అధిపతి గణపతి అలియాస్ ముప్పాల లక్ష్మణ్ రావు స్వగ్రామం. మావోయిస్టు అగ్రనేతలు రాజిరెడ్డి కొంత కాలంగా జగిత్యాల డివిజన్‌లో



పనిచేశారు. మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతి నిధులకు, నాయకులకు మావోయిస్టుల నక్స లైట్లు బెదిరింపు లేఖలు పంపడం ఆశ్చర్య కరం. లేఖలు పోస్ట్‌ల ద్వారా జారీ చేశారా లేదా కొరియర్‌ల ద్వారా మిగతా... 2లో

# గల్ఫ్ మృతుల భార్యలే ఎమ్మెల్యే అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై, అధిక విమాన చార్జీలు వసూలు చేసినందుకు కేంద్ర ప్రభుత్వంపై గల్ఫ్ రిటనీలు గుర్రుగా ఉన్నారు.

**రాజకీయ పోరాటం**

బతుకుదెరువు కోసం గంపెడాశతో గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస జీవుల గోడును బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోవడం లేదు.



తమ సమస్యల పరిష్కారం కోసం గల్ఫ్ శ్రామికులు రాజకీయ పోరాట పంథాను ఎంచుకున్నారు. అధికార, విపక్ష పార్టీల చుట్టూ తిరిగి విసిగి వేసారిన గల్ఫ్ వలస జీవులు ఎన్నికలను ఎత్తుగడగా... గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున నామినేషన్లు వేయాలని సమాయత్తం అవుతున్నారు. గల్ఫ్ జేఏసి, గల్ఫ్ వర్కర్స్ పొలిటికల్ ఫోరం, వివిధ కార్మిక, ప్రజా సంఘాలతో, మేధావులతో చర్చలు జరుపుతున్నారు.
గల్ఫ్ దేశాలలో తెలంగాణ కూలీలు 15 లక్షల వరకు ఉంటారని ఒక అంచనా. గత పదేళ్లలో ఎడారి దేశాల నుండి మరో 15 లక్షల మంది వాపస్ వచ్చి గ్రామాలలో సరైన ఉపాధి లేక ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. స్థానిక వనరులతో పరిశ్రమలు ఏర్పాటు, వ్యవసాయ రంగానికి మద్దతు ఇస్తే వలస సమస్యలు కొంతవరకు తీరేవి. వీరందరి కుటుంబ సభ్యులు కలిస్తే ఒక కోటి వరకు గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నది. తెలంగాణలో 32 అసెంబ్లీ నియోజకవర్గాలలో గల్ఫ్ కుటుంబాల ఓట్లు నిర్ణయాత్మకంగా మారనున్నట్లు పలువురు రాజకీయ వ్యూహకర్తలు ఇదివరకే ఆయా పార్టీలకు తేల్చి చెప్పారు.
కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, రూ.500 కోట్ల వార్షిక బడ్జెట్ ఇవ్వనందుకు బీఆర్ఎస్‌పై గల్ఫ్ కార్మికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. పెద్ద ఎత్తున నామినేషన్లు వేయడం ఒక ఆలోచన కాగా, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పడం మరో కోణం.

**32 గల్ఫ్ ప్రాబల్య సెగ్మెంట్లు**

అధిక ప్రభావం గల అసెంబ్లీ నియోజకవర్గాలు: నిర్మల్, ముధోల్, ఖానాపూర్ (ఎస్టీ), వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి (ఎస్సీ), బాల్కొండ, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి (ఎస్సీ), ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్ ఒక మోస్తరు ప్రభావం గల అసెంబ్లీ నియోజకవర్గాలు: ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగి

**గల్ఫ్‌లో ఉన్నా.. ఊరిలో పట్టు**

సప్త సముద్రాలు దాటి గల్ఫ్ దేశాలకు వలసపోయిన కార్మికుల ఓటు బ్యాంకు.. తెలంగాణ గల్ఫ్ మైగ్రేషన్ కారిడార్ లో రాజకీయ పార్టీలకు దడ పుట్టిస్తోంది. గెలుపోటములను శాసించే సత్తా ఉన్న గల్ఫ్ కుటుంబాలపై ప్రధాన విపక్ష రాజకీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ దృష్టి సారించాయి. బీఆర్ఎస్ మాత్రం గల్ఫ్ కుటుంబాలను లెక్కలోకి తీసుకోవడం లేదు.

**తిరగబడ్డ ఉద్యమ నినాదం**

తెలంగాణ ఉద్యమ సమయంలో... బొగ్గుబాయి – బొంబాయి – దుబాయి అనే నినాదం ఒక పవర్ ఫుల్ మిస్సయిల్ లాగా పనిచేసింది. ఇప్పుడు... అదే మిస్సయిల్ తిరగబడింది. కేసీఆర్ గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చనందున బీఆర్ఎస్ పార్టీకి గల్ఫ్ కార్మికుల కుటుంబాలు దూరమయ్యాయి. రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చూపడానికి సిద్ధం అవుతున్నారు.

# పరిశ్రమలకు ఊతమిస్తేనే కొలువులు

మొదటిపేజీ తరువాయి..

శంకుస్థాపన చేశారు. లిథియం అయాన్ బ్యాటరీ మేకింగ్‌లో భారతదేశంలోనే ఇది అతి పెద్ద పెట్టుబడి అని కేటీఆర్ పేర్కొన్నారు. అమరరాజా గ్రూప్ రూ.9,500 కోట్ల పెట్టుబడిని తీసుకొచ్చినం దుకు అమర రాజా కుటుంబ సభ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఒక పరిశ్రమ రావాలంటే దాని వెనుకాల తదేకమైన దీక్షతో, పట్టుదలతో పని చేస్తేనే వస్తాయి. ఇది పోటీ ప్రపంచం. పోటీ ప్రపంచంలో అవినీతి రహిత పారదర్శక మైన పాలనతో ముందుకు వెళ్తున్నాం. ఈ దేశంలో ఎక్కడైనా అమరరాజా గ్రూప్ ప్లాంట్ పెట్టుకోవచ్చు.దివిటిపల్లిలో ప్లాంట్ పెడుతామని ప్రకటించిన తర్వాత 8 రాష్ట్రాల సీఎంలు, మంత్రులు వారికి ఫోన్ చేసి తమ తమ రాష్ట్రాలకు రావాలని ఆహ్వానించారు. కానీ అమరరాజా గ్రూప్ వారు ఇక్కడే ప్లాంట్ ప్రారంభించేందుకు సముఖత వ్యక్తం చేశారు.పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్రాల మధ్య పోటీ ఉందని కెటిఆర్ స్పష్టం చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి గల్లా అరుణ, గల్లా జయదేవ్‌తో కలిసి భూమిపూజలో పాల్గొన్నారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, బ్యాటరీ కంపెనీ ప్రతినిధులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రయివేటు రంగంలో పెట్టుబడులను ఆహ్వానించేందుకు అంతర్జాతీయ వేదికలపై ఆయా రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. తమ వద్ద సరిపడ కరెంటు, నీళ్లు, భూములు ఉన్నాయి. మంచి ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మనకున్న పెద్ద శక్తి యువశక్తి. 27 ఏండ్ల లోపు వయసున్న పిల్లలు 70 కోట్ల మంది పిల్లలు ఉన్నారు. వీరందరికి ప్రభుత్వ ఉద్యోగాలు దొరకవు. కాబట్టి అందరికీ ఉద్యోగాలు కల్పించాలంటే.. ప్రయివేటు రంగంలో పెట్టుబడులను ఆహ్వానించాలి. పరిశ్రమలకు ఊతమిస్తేనే కొలువులు వస్తాయి. రాష్ట్రానికి సంపద వస్తుంది. ఈ సంపదతో పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు ఉపయోగపడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి హైదరాబాద్ ఐటీ రంగంలో 3లక్షల 23 వేల మంది పని చేసేవారు. ఇప్పుడు దాదాపు 10 లక్షల మంది ప్రత్యక్షంగా పని చేస్తున్నారని కేటీఆర్ వివరించారు. ఒక ఐటీ కంపెనీ ఉంటే దాని చుట్టూ ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తాయి. అమరారాజ యూనిట్ రావడం వల్ల ఇక్కడ ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. దీని వల్ల చుట్టు పక్కల ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయి. పెద్ద ఎత్తున పరిశ్రమలు కూడా వస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. అమరరాజా గ్రూప్ రాబోయే పదేండ్ల కాలంలో రూ. 9,500 కోట్ల పెట్టుబడి పెట్టబోతుంది. 3 సంవత్సరాల్లో రూ. 3 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. మిగతా పెట్టుబడి దశల వారీగా పెట్టనుంది. అమరరరాజా యొక్క 37 ఏండ్ల చరిత్ర పరిశీలిస్తే.. దానికి రెట్టింపు ఈ ఒక్క ప్లాంట్‌లోనే పెట్టుబడి పెడుతున్నారు. అభివృద్ధి నిరోధకులు, ప్రగతి నిరోధకులు ఈ ప్రాంతం బాగు పడొద్దనే ఉద్దేశంతో పుకార్లు సృష్టించి, జరిగే మంచి పనికి విఘాతం కలిగించేప్రయత్నం చేస్తారని కేటీఆర్ మండిపడ్డారు. బ్యాటరీ పరిశ్రమ అని కాలుష్యం వస్తుందని మాట్లాడుతున్నారు. ఇది లిథియం అయాన్ బ్యాటరీ మేకింగ్ కంపెనీ. భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే. రాబోయే 20, 30 ఏండ్లలో పెట్రోల్, డిజీల్ వాహనాలను పక్కన పెట్టి.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడుతారు. ఆ ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీనే ఇక్కడ తయారవుతుంది. సంప్రదాయ బ్యాటరీ వల్ల కాలుష్యం కొంత కలుగుతుంది. జీరో లిక్విడ్ డిశ్చార్జితో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారు. లిథియం అయాన్ బ్యాటరీలతో ఒక్క చుక్క కాలుష్యం కూడా జరగదు. లెడ్ యాసిడ్ బ్యాటరీలు తయారు చేయట్లేదు. ఈ పెట్టుబడితో మహబూబ్‌నగర్ ముఖచిత్రం మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు. దేశంలోనే లిథియం అయాన్ బ్యాటరీ రంగంలో అతి పెద్ద సంస్థ పెట్టినందుకు గల్లా జయదేవ్ కు ధన్యవాదాలు తెలిపారు.
ఇలాంటి పరిశ్రమలతో ఉపాధి.. తద్వారా రాష్ట్రం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని,అమర్ రాజా కంపెనీ వల్ల వేలాది మందికి ఉపాధి వస్తుందని అన్నారు.. ఇప్పటి వరకూ అమర్ రాజా కంపెనీ పెట్టిన పెట్టుబడులు అన్నింటికన్నా.. రెట్టింపు పెట్టుబడి ఇక్కడ పెడుతున్నారు. దీన్ని అడ్డుకునేందుకు చాలా మంది ప్రయత్నిస్తున్నారు. ఇపుడు చిత్తూరులోని కంపెనీలలో కూడా కాలుష్యం లేదు.. గల్లా కుటుంబం అక్కడే నివాసం ఉంటోంది. ఎవరికైనా అనుమానాలుంటే.. బస్సులు పెట్టి తీసుకెళ్లండి. ఇక్కడి ప్రాజెక్ట్.. 16 గిగ వాట్ కంపెనీ. ఈ కంపెనీలో ఇక్కడి వారికే ఉద్యోగాలు.. పక్కనే ఉన్న ఐటీ టవర్‌లో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి.. ఉద్యోగాలు ఇస్తారు. ఇక్కడ మహబూబ్ నగర్‌లో.. పర్యాటకంగా.. మౌళిక సదుపాయాల పరంగా అద్భుతం.. ఈ కంపెనీ వల్ల పాలమూరు ప్రజల జీవితాలు మార తాయని విశ్వాసం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పాలమూరు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో ఇక్కడ పరిశ్రమలను ప్రోత్సహిస్తు న్నామని మంత్రి శ్రీనివాసగౌడ్ అన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగాలు లభించాలన్నదే తమ లక్ష్యమన్నారు.

# జవాన్ అనిల్‌కు కన్నీటి వీడ్కోలు...

మొదటిపేజీ తరువాయి..

అంత్యక్రియలు జరిగాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు అనిల్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. అమరజవాన్ అనిల్ భౌతికఖాయానికి మంత్రి గంగుల కమలాకర్, బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ నివాళులు అర్పించారు. ఆ తర్వాత అంతిమయాత్ర నిర్వహించారు. అనిల్ అంతిమయాత్ర జనసంద్రమైంది. గ్రామస్తులతో పాటు..పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని అనిల్‌కు కన్నీటి







వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జై జవాన్ నినాదాలతో మల్కాపూర్ మార్మోగిపోయింది. అనిల్ అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
జమ్మూ కశ్మీర్‌లో కిస్తవార్ జిల్లాలో 4వ తేదీన గురువారం ఆర్మీకి చెందిన ధృవ్ హెలికాప్టర్ ప్రమాదవశాత్తు కూలడంతో ఆర్మీ ఏవియేషన్ సీఎఫ్ఎన్ విభాగంలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న పబ్బాల అనిల్ ప్రాణాలు కోల్పోయారు. గురువారం తన సహచర బృందంతో కలిసి హెలికాప్టర్‌లో బయల్దేన అనిల్... టేకాఫ్ అయిన కాసేపటికే టెక్నికల్ సమస్యతో జమ్మూకశ్మీర్‌లోని మార్వా అటవీప్రాంతంలోని ఓ నదిలో హెలికాప్టర్ కుప్పకూలింది. హెడ్‌క్వార్టర్స్‌తో సిగ్నల్ కట్ అవడంతో ఈ దారుణం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఆర్మీ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడినవారిని తక్షణమే ఉదంపూర్ ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. 5వ తేదీన శుక్రవారం అనిల్ భౌతిక దేహాన్ని ప్రత్యేక విమానంలో హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ రాకేష్ మనోచాతో పాటు మేడ్చల్ జోన్ డీసీపీ సందీప్‌గోనె, ఏసీపీ రామలింగరాజులు సైనిక వందనంతో అనిల్‌కు నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో అనిల్ పార్థివదేహాన్ని ఆయన స్వస్థలం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం, మల్కాపూర్‌కు తరలించారు. మలాపూర్ గ్రామానికి చెందిన పబ్బాల లక్ష్మి–మల్లయ్య చిన్న కొడుకు అనిల్. 2011లో సైన్యంలో చేరి టెక్నికల్ విభాగంలో పనిచేస్తున్నారు. అనిల్‌కు భార్య సౌజన్య, కొడుకులు ఆయాన్, అరవ్ ఉన్నారు. ఏప్రిల్ నెలలో పెద్ద కొడుకు పుట్టినరోజు వేడుకలతోపాటు అత్తగారి ఊరు కోరెంలో జరిగిన బీరప్ప పట్నం పండుగలో అనిల్ పాల్గొనడం గమనార్హం.

# జగిత్యాల జిల్లాలో మావోయిస్టుల అలజడి

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేశారా లేదా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇళ్లలో పడవేశారా అనేది ఇంకా ధృవీకరించబడలేదు. తెలుగు, హిందీ భాషల్లో బెదిరింపు లేఖలు వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బెదిరింపు లేఖలు రావడంతో జిల్లా పోలీసులు అప్రమత్తమై ప్రజాప్రతినిధులకు గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా పట్టణ ప్రాంతాల్లోనే నివాసం ఉండాలని సూచించారు. ఒకటిన్నర దశాబ్దానికి పైగా కార్యకలాపాలు లేని నక్సలైట్లు హఠాత్తుగా బెదిరింపు లేఖలు జారీ చేయడం పోలీసులతో పాటు జిల్లా ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## 54కు చేరిన అల్లర్ల మృతులు

**మణిపూర్ ఘర్షణల్లో 150 మందికి పైగా గాయాలు**

**ఆర్మీ పహారా మధ్య ఇంఫాల్‌లో సాధారణ పరిస్థితులు**

**ఇంఫాల్:** మణిపూర్ ఘర్షణల్లో మరణించిన వారి సంఖ్య 54కు చేరింది. 150 మందికి పైగా గాయాలయ్యాయి. ఇవి ప్రభుత్వం అధికారికంగా చెబుతున్న గణాంకాలు మాత్రమే. మృతులు, క్షతగాత్రుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నదని అనధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో ఇంఫాల్ లోయలో భద్రతా సిబ్బంది పహారా మధ్య జనజీవనం సాధారణ స్థితికి చేరుకొంటున్నది. శనివారం షాపులు, మార్కెట్లు తెరుచుకొన్నాయి. వాహనాలు రోడ్ల పైకి వచ్చాయి.

**ఐదుగురు మిలిటెంట్లు హతం**

శుక్రవారం రాత్రి చురాచాంద్‌పూర్‌లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో పర్వత ప్రాంతానికి చెందిన ఐదుగురు తీవ్రవాదులు మరణించగా, ఇండియా రిజర్వ్ బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయని పోలీసులు వెల్లడించారు. సైటన్, టోర్‌బంగ్ ఏరియాల్లో రెండు ఎన్‌కౌంటర్లు జరిగాయని తెలిపారు. కాగా, ఘర్షణల ప్రభావిత ప్రాంతాల నుంచి 13 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, మరి కొంత మందికి ఆర్మీ క్యాంపుల్లో ఆశ్రయం కల్పించామని రక్షణ శాఖ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

# వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోను

మొదటిపేజీ తరువాయి..

భయపడ్డాను. అందువల్లే నా నిర్ణయాన్ని వాళ్లకు చెప్పలేదు. నా నిర్ణయాన్ని పార్టీ వాళ్లు ఒప్పుకుని ఉండాల్సింది. కానీ అలా జరగలేదు, నా అంచనా తప్పింది‘ అని పవార్ అన్నారు. సోనియాగాంధీ సైతం తనను ఫోను చేసి తన నిర్ణయాన్ని పునరాలోచించమని కోరారని, అసోం నుంచి కేరళ వరకూ అగ్రనాయకత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించిందని చెప్పారు. అజిత్‌ను ప్రశంసించిన పవార్ రాజీనామా చేయాలన్న తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విషయంలో తన మేనల్లుడు, ఎన్‌సీపీ నేత అజిత్ పవార్ కీలక భూమిక పోషించారని శరద్ పవార్ ప్రశంసించారు.ం2024 లోక్‌సభ ఎన్నికల కోసం పని చేస్తానని , అయితే ఎన్నికల్లో మాత్రం పోటీ చేయనని శరద్ పవార్ స్పష్టం చేశారు. తమ మిత్రులు ఎవరైనా పోటీ చేస్తే వారి విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.
తదుపరి జనరేషన్‌కు బాధ్యతలు అప్పగించే విషయంపై శరద్ పవార్ మాట్లాడుతూ, వారసుడు ఎవరనే దానికి కొంత సమయం పడుతుందన్నారు. తదుపరి తరానికి బాధ్యతలు ఇవ్వాల్సి ఉంటుందని, అయితే సుప్రియ సులే, ప్రఫుల్ పటేల్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకునేందుకు సిద్ధంగా లేరని అన్నారు. వారసుడి ఎంపికకు ఇంకా మూడేళ్ల సమయం తమ చేతిలో ఉందన్నారు. పార్టీలో చాలా మంది అనుభవజ్ఞులు ఉన్నారని, జిల్లాల్లో పనిచేసే వారిని రాష్ట్ర రాజకీయాల్లోకి తెస్తామని, రాష్ట్ర రాజకీయాల్లో ఉన్న వారిని దేశ రాజకీయాల్లో పాల్గొనేందుకు సంసిద్ధం చేస్తామని పవార్ చెప్పారు.

# రామాలయ కల సాకారం చేసిన మోడీ

మొదటిపేజీ తరువాయి..

జరిగిన ర్యాలీలో అమిత్‌షా అన్నారు. బీజేపీ కర్ణాటక రైతుల కోసం పనిచేసింది. రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చాం. కాంగ్రెస్ సావర్కర్‌ను అవమానించింది. బజరంగ్ బలిని అవమానించింది. కానీ అయోధ్యలో ఆలయ నిర్మాణం జరగాలన్న రామభక్తుల కలను ప్రధాని మోదీ సాకారం చేశారని అమిత్‌షా అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలపై ఎవరికీ నమ్మకం లేదని, త్రిపుర, అసోం, నాగాలాండ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓటమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. పీపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)ను బీజేపీనే నిషేధించిందని గుర్తుచేశారు. బీజేపీకి వేసే ప్రతి ఓటు పీఎఫ్ఐ నుంచి ప్రజలకు రక్షణగా నిలుస్తుందని చెప్పారు. ప్రజలకు బీజేపీ రేషన్ ఇచ్చిందని, మంచినీరు, ఆరోగ్య సదుపాయాలు కల్పించిందని, రాష్ట్రంలోని డబుల్ ఇజన్ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసిందని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాని మోడీ, అమిత్ షాలు అలుపెరకుండా ప్రచారం చేపట్టారు.

# ఆనాడు కన్నీళ్లు.. నేడు ఎక్కడ చూసినా నీళ్లే

మొదటిపేజీ తరువాయి..

మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపు నిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు పాలమూరు పౌరుషాన్ని చూపించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో మంచినీళ్లు, పరిశ్రమలు లేవు. సాగునీరు లేదు. కడుపు చేత పపట్టుకుని వలస పోయేవాళ్లు. అలాంటి పాలమూరును అభివృద్ధి చేశాం. రేవంత్ రెడ్డి రంధ్రాన్వేషణ చేస్తున్నారు. 55 ఏండ్లు పరిపాలించింది నీ సన్నాసి పార్టీ. ఇక్కడ తెలంగాణలో ఇంకా ఏమైనా దరిద్రం ఉందంటే అది నీ పార్టీ దిక్కుమాలిన నాయకత్వం వల్ల అని గుర్తు చేస్తున్నాను. ఆనాడు అధికారం ఇచ్చినప్పుడు అన్ని చేసి ఉంటే నేడు ఎందుకు సమస్యలు ఉంటుండే. తెలంగాణను భారతదేశంలో అగ్రశ్రేణి రాష్ట్రంగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. ఇక ఎన్నికలు వస్తే నిన్నటి వరకు లేని ప్రేమలను ఇప్పుడు కురిపిస్తారు. నిరుద్యోగ మార్చ్ అని మరో సన్నాసి ఇక్కడ మీటింగ్ పెట్టిండు. 2014లో మోదీ పెద్ద పెద్ద మాటలు చెప్పిండు. రూ. 15 లక్షలు ఇస్తానన్నాడు. కానీ ఇవ్వలేదు. రూ. 15 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేసిన మోదీ ఒక దిక్కు ఉన్నాడు.. 15 లక్షల మంది వలసలు ఆపి ఉపాధి కల్పించిన కేసీఆర్ మరో దిక్కు ఉన్నాడు. ఆలోచించి ఓటేయండి తప్పు ఆగం కాకండి. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని ఇదే గ్రౌండ్‌లో మోదీ, అమిత్ షా చెప్పారు. మరి ఇచ్చారా..? రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేండ్లు అవుతున్నా.. కృష్ణా నదిలో మన వాటా, ఏపీ వాటా తేల్చలేదు. దాని మీద ఇంత వరకు స్పందన లేదు. రైతుల ఆదాయం పెంచలేదు.. గుజరాతీ గులామ్‌లు ఇక్కడ ఉన్నారు. కానీ రోషం కల్ల తెలంగాణ బిడ్డలు, పాలమూరు పౌరుషంతో ఉండే తమ్ముళ్లంతా ఆలోచన చేయాలి. ఎవరు ఈ రాష్ట్రాని మంచివారు. ఎవరి వల్ల ఈ రాష్ట్రం లోని రైతు బాగుపడుతాడు అనే విషయాన్ని ఆలోచించాలి. పెద్దలకు రుణాలు మాఫీ చేసే సన్నాసులు కావాల్నా.. పేద ప్రజల కష్టాల్లో అండగా ఉండే కేసీఆర్ కావాల్నా ఆలోచించుకోవాలి. నెర్రెలు బారిన నేలలో, నెత్తురు కారిన తెలంగాణలో ఇప్పుడిప్పుడే నీళ్లు వస్తున్నాయి. ఈ దిక్కుమాలిన పార్టీ లకు అవకాశం ఇస్తే నెత్తురు కారే రోజులు తీసుకొస్తారు. మతం మంటల్లో ఉండే తెలంగాణ కావాల్నా.. పచ్చని పంటలతో ఉండే తెలంగాణ కావాల్నా.. రైతులు, ప్రజలు ఆలోచించాలి అని కేటీఆర్ సూచిం చారు. పాలమూరు రూపురేఖలు మార్చిన తర్వాత కూడా ఎవడో తలమాసిన వెధవ వచ్చి ఇక్కడ మన నడిగడ్డ మీద, మన మహబూబ్‌నగర్ గడ్డ మీద నిలబడి మాట్లా డితే కోపం రాక ఎట్ల ఉంటది. 14 రోజు లకు ఒకసారి నీళ్లు ఇచ్చిన దౌర్భాగ్యులు కూడా వచ్చి, ఇవాళ రోజు నీళ్లు ఇచ్చే శీనన్నను అంటే కోపం రాకుండా ఉంటదా..? తప్పకుండా కోపం వస్తది. అభివృద్ధే మన కులం.. సంక్షేమమే మన మతం.. జనహి తమే మన అభిమతం అనే నినాదంతో అందర్నీ కడుపులో పెట్టి చూసుకుంటున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని కేటీఆర్ పేర్కొన్నారు. శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో మహబూబ్‌నగర్ అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని కేటీఆర్ తెలిపారు. 5,279 ఇండ్లు పూర్తి చేసి పేదవాళ్లకు ఇచ్చానని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మరో 3 వేల ఇండ్లు రెడీగా ఉన్నాయి.. అవి కూడా ఇవ్వ బోతున్నామని తెలిపారు. గృహలక్ష్మి కింద ప్రతి నియోజకవర్గానికి 3 వేల మందికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించబోతున్నాం.
మహబూబ్‌నగర్ జిల్లాలో 2 లక్షలమంది రైతులకు రైతుబంధు రూపంలో రూ.1900 కోట్లు ఇచ్చాం. 3653 మంది రైతులకు రూ. 182 కోట్ల రైతుబీమా ఇచ్చాం.

# బిజెపి ప్రభంజనం గుర్తించిన సిద్దరామయ్య

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 3 లక్షల కుటుంబాలకు మొట్టమొదటిసారి కొళాయి నీటి సదుపాయం వచ్చిందన్నారు. మీ ప్రాంతంలో పోటీ చేసినా ఫలితం దక్కదని సిద్ధరామయ్య అర్థం చేసుకున్నారు. అయినప్పటికీ ఆయన మీకు ఎప్పుడైనా తారసపడితే, ఈ ప్రాంత ప్రజలు గతంలో ప్రాథమిక సదుపాయాలకు ఎందుకు నోచుకోలేదని ఆయనను అడగండని మోదీ చెప్పారు. ఈ ప్రాంత ప్రజల జీవితాలు ఎందుకు మారలేదని, ఎందుకు అభివృద్ధి జరగలేదని ప్రశ్నించాలని కోరారు. ప్రజల కోసం బీజేపీ ఎంతో చేసిందని, దీనిని కాంగ్రెస్ కనీసం ఊహించలేకపోయిందని చెప్పారు. 2018లో జరిగిన కర్ణాటక శాసన సభ ఎన్నికల్లో సిద్ధరామయ్య బాదామి నియోజకవర్గం నుంచి గెలిచారు. బీజేపీ అభ్యర్థి బీ శ్రీరాములుపై 1,696 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. కానీ ఆయన పోటీ చేసిన రెండో నియోజకవర్గం చాముండేశ్వరిలో ఆయనకు పరాజయం ఎదురైంది. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన వరుణ నియోజవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇది ఆయన కుమారుడు యతీంద్ర ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం. ఆయన కోలార్‌లో కూడా పోటీ చేయాలని ప్రయత్నించారు. కానీ కాంగ్రెస్ అధిష్ఠానం అందుకు అంగీకరించలేదు.
సిద్ధరామయ్య గత నెలలో మాట్లాడుతూ, వరుణ శాసన సభ నియోజకవర్గం పరిధిలోనే తన స్వగ్రామం ఉందని చెప్పారు. తన జీవితంలో ఇవే చివరి ఎన్నికలని, తాను ఎన్నికల రాజకీయాల నుంచి వైదొలగుతానని ప్రకటించారు.
224 శాసన సభ స్థానాలున్న కర్ణాటకలో మే 10న ఎన్నికలు జరుగుతాయి, ఓట్ల లెక్కింపు మే 13న జరుగుతుంది.

# తెలంగాణ ఆకాంక్షలను తెబ్బతీసిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి..

గాంధీ సభ ద్వారా ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో జరిగిన అన్యాయంపై మాట్లాడుతారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగ కల్పనలో ఏం చేయబోతున్నామో చెబుతారన్నారు. ఈ సభలో నిరుద్యోగ డిక్లరేషన్ ప్రియాంక గాంధీ ప్రకటిస్తారని అన్నారు. యువత కాంగ్రెస్‌పై నమ్మకంతో ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాల నిరుద్యోగ యువత ప్రియాంకా గాంధీ



సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ యువత ఆకాక్షల మేరకు కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఇచ్చిందని.. కానీ 9 ఏళ్లలో ఆ ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి జరిగింది కాంగ్రెస్ హయంలోనే అని అన్నారు. తొమ్మిది సంవత్సరాలు ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. కేసీఆర్ పాలనలో ఉద్యోగ కల్పన జరుగలేదని మాణిక్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యారని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉద్యోగాలు వస్తాయనే ఆశతో యువత తెలంగాణ కోసం పోరాటం చేశారని.. కానీ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందన్నారు. గతంలో 25 లక్షలు నిరుద్యోగులు ఉంటే .. ఇప్పుడు 40 లక్షలకు చేరిందని తెలిపారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న కేసీఆర్ ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రియాంక గాంధీ నిరుద్యోగులకు అండగా ఉండడానికి వస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అక్టోబర్‌లో ఎన్నికల షెడ్యూల్ వస్తే నవంబర్‌లో ఎన్నికలు జరుగుతాయన్నారు. 80వేల 39 పోస్టులు భర్తీ చేస్తానని, 11 వేల కాంట్రాక్టు ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని... కానీ ఈ ఏడాదిలో ఒక్కటి కూడా చెయ్యలేదని ఎంపీ విమర్శించారు. కేసీఆర్ అసమర్థత, అవినీతి వల్లే పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీక్‌పై ఇప్పటి వరకు కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని మండిపడ్డారు. 503 గ్రూప్ -1 పోస్టులకు మూడున్నర లక్షల మంది అప్లై చేసుకున్నారని తెలిపారు. 17 వేల పోలీస్ ఉద్యోగాలకు 12 లక్షల మంది అప్లై చేసుకున్నారంటే తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలో కనీస వసతులు, సిబ్బంది లేరని మండిపడ్డారు. అనుచరులకు ప్రైవేట్ యూనివర్సిటీల అనుమతి ఇవ్వడం తప్ప చేసిందినేమీ లేదని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఒక్క పోస్ట్ కూడా భర్తీ చెయ్యలేదన్నారు. కేసీఆర్ నిర్లక్ష్యానికి ఇదే కారణమని అన్నారు. మోదీ కూడా సేమ్ ఇదే ఫాలో అవుతున్నారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ అన్నారని.. 7 ఏళ్ల కాలంలో 18 కోట్ల ఉద్యోగాలని భర్తీ చెయ్యాలని.. కానీ మోదీ చేసిన పనులకు చాలా మంది ఉపాధి కోల్పోయారని ఉత్తమ్ మండిపడ్డారు. తెలంగాణ వస్తే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అనుకున్నామని, ఉద్యోగ ఖాళీలు ప్రకటించమంటే ప్రభుత్వం స్పందించడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నిరసన తెలుపడం కోసం మే 8న సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రియాంక గాంధీ హాజరయ్యే సభకు యువకులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ధాన్యం ఇంకా కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తడిసిన ధాన్యం కొంటామని సీఎం చెబుతుంటే.. తడిసిన ధాన్యం కొనమని మంత్రి చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. రైతులు ఏడుస్తుంటే ఢిల్లీలో కార్యాలయం ఓపెనింగ్ పేరుతో పండగ చేసుకోవడానికి సిగ్గు లేదా?, రైతుల ఇబ్బందులపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము మంత్రి గంగులకు ఉందా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులు, రైతులు పక్షాన కాంగ్రెస్ కొట్లడుతుందన్నారు.



## దళిత రత్నను సన్మానించిన
# జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తిప్పన్న పేట వాస్తవ్యుడు చిత్తారి ప్రభాకర్ కు దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా జెడ్పి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ దావ వసంత. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గిద్దె శంకర్, బొల్లం విజయ్ కుమార్, కంటే అంజయ్య, చెనమళ్ళ సుమన్, సుంకే మహేష్, తోట జగన్, నక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన
# రైతులను ప్రభుత్వము ఆదుకోవాలి

**కోరుట్ల మే 06 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గంలో మల్లాపూర్ మండలం మల్లాపూర్, గొర్రె పెల్లి, వి.వి.రావు పేట గ్రామాలలో ఇటీవల అకాల వర్షంతో నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వము అన్ని విధములుగా ఆదుకోవాలి. కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మానుక ప్రవీణ్



కుమార్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా వరి రైతులు మామిడి రైతులు మిర్చి రైతులు నువ్వుల రైతులు నిత్యము గాలి దుమారంతో ఏడుస్తున్నారని రైతులు ఎండలలో వరి ఆరపెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుల కష్టాలను రైతులను అన్ని విధాలా ఓదార్చి వరిని వెంటనే ఖరీదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రైతులు సింగిరెడ్డి మారుతి, పోచంపల్లి రాజేందర్, నర్సారెడ్డి జటా అంబాజీ, ఎల్లాల రంజిత్, మోహన్ రెడ్డి, మాదం గంగాధర్ రెడ్డి, కంత రాజారెడ్డి, జక్కుల రాజం, నల్లరాజ రెడ్డి, జాగర్ల గంగారాం, దేశం నాయకులు రాజ గణేష్, ఎండి షాదుల్లా, పాతర్ల విజయ్ కుమార్, కాకర మాధవరెడ్డి, మొండి ఎద్దుల ఐలయ్య, రాజం పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ
# సెక్రెటరీలకు ఎన్.హెచ్.ఆర్.సి. మద్దతు

**మల్లాపూర్ మే 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో జూనియర్ పంచాయతీ సెక్రటరీలు చేస్తున్న సమ్మెకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు జూనియర్ పంచాయతీ సెక్రెటరీ చేస్తున్న న్యాయమైన



డిమాండ్లను అంగీకరిస్తూ ప్రభుత్వం వారిని వారి సేవలను గుర్తించి వారిని రెగ్యులరైజేషన్ చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ఆయిల్ లేని శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులు ఆదేశానుసారం మల్లాపూర్ మండలంలో జూనియర్ పంచాయతీరాజ్ సెక్రటరీలు చేస్తున్న నిరాహార దీక్ష సమ్మెకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారం, జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగం జలజ, జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నారెడ్డి, కోరుట్ల టౌన్ ప్రెసిడెంట్ తునికి రాజేష్, ఎన్.హెచ్.ఆర్.సి. మెంబర్ గాలిపెల్లి గంగా ప్రసాద్ పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల
# సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం

**మెట్‌పల్లి మే 06 (ప్రజామంటలు):** మెట్‌పల్లి పట్టణంలో కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె 9వ రోజు కొనసాగుతున్న సమ్మెకు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా సంఘీభావం తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై వాళ్లకి జరిగే అన్యాయాలపై పలు అంశాలపై ఖుతుబొద్దిన్ మాట్లాడారు. కార్య దర్శులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండ దండలు సహకారం కల్పిస్తుందన్నారు.



కార్యదర్శులు కోవిడ్ సమయంలో చేసిన సేవలకు జాతీయ అవార్డులు తెచ్చి పెట్టిన కానీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం ఇలా దిక్కు తోచని పరిస్థితిలోకి తేవడం దౌర్భాగ్యమని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సేవలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సద్వి నియోగం చేసుకుంటుంది అన్నారు. కార్యదర్శుల సేవలు గ్రామాల అభివృద్ధికి నిదర్శనంగా ప్రతిరూపంగా నిలిచాయన్నారు ఆయన పంచాయతీ కార్యదర్శు లకు మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్ల రాజా గౌడ్, షేక్ ఫెర్రోస్, మహమ్మద్ అమన్, రాకేష్, రాజు, రహీముద్దీన్ అర్జున్ అజీజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి

## పంట నష్టపోయిన రైతులకు వెంటనే
# నష్టపరిహారం చెల్లించాలి

**తడిసి మొలకెత్తిన, రంగుమారిన ధాన్యం**

**షరతులు లేకుండా కొనుగోలు చేయాలి**

**జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ జన సమితి విజ్ఞప్తి**



**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** అకాల వర్షాల వలన పంట నష్ట పోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని, తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ జనసమితి పక్షాన శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా కు విజ్ఞాపన పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ జనసమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. అకాల వర్షాలు, వడగళ్ల వానలతో రాష్ట్ర వ్యాప్తంగా పండ్ల తోటలు, కూరగాయల తోటలు, సజ్జ, జొన్న, మొక్కజొన్న తోటలు, వరి పొలాలు, నువ్వు పంటలు బాగా నష్టపోయాయని, వీటి వలన రైతులకు తీరని నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్ట పోయిన ప్రతి రైతుకు ఎకరాన రూ.50 వేల నష్టపరిహారం అందజేయాలని వారు కోరారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన వరి ధాన్యం ను ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, తూకం అధికంగా వేయకుండా ఆదేశించి రైతులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రం లోని రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, అప్పులపాలై పంటలు పండిస్తే పండిన పంట ధాన్యం ఇంటికి చేరేవరకు, అమ్ముకునే వరకు నమ్మకం లేని పరిస్తితి ప్రస్తుతం రాష్ట్రంలో తలెత్తినదని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల ఇప్పటికీ ధాన్యం కొనుగోల్లు మొదలు కాలేదన్నారు. అలాగే మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా కొనుగోళ్ళు ప్రారంభించలేదన్నారు. పంట నష్టపోయిన వివరాలు ఇప్పటి వరకు పూర్తిగా సేకరించలేదన్నారు. నష్టపోయిన మొత్తం పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి చింతకుంట్ల శంకర్, నాయకులు, మాజీ ఎంపీటీసీ గూడ రాజారెడ్డి, మెటుపల్లి కన్వీనర్ పసునూరి శ్రీనివాస్, కంతి రమేష్, రైతు నాయకులు రెబ్బటి మల్లయ్య యాదవ్, వన్నెల శశి, తరుణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసులలో
# శిక్షల శాతం పెరిగేలా పని చేయాలి

**- ఎస్పీ భాస్కర్**



**జగిత్యాల, మే 06 (ప్రజామంటలు):** ప్రతి కేసులోనూ నింది తులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులకు నిర్వహించిన సమావేశం లో జిల్లా యస్.పి మాట్లాడుతూ... కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, కోర్టులో పెండింగ్ కేసులపై, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంత వరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలం ను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారుల పనితీరులో వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేసుల్లో నిందుతులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని, కోర్టు అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా సాక్షులను, నింధితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు. బాధితు లకు, సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగా హన కల్పించాలని తెలిపారు.కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పి.పి.ల సలహాలు సూచనలు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసి ఆర్బి ఐటీ కోర్ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, సరిలాల్, సిఎంఎస్ ఎస్.ఐ రాజు నాయక్, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# గాంధీ అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

**ఇంజనీరింగ్ అధికారులతో డీఎంఈ రివ్యూ మీటింగ్**

**ఈనెలాఖరులోగా ఎంసీహెచ్, డైట్, నైట్ షెల్టర్ ఓపెనింగ్...!**



**సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):** గాంధీ హాస్పిటల్ లో చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనుల్లో వేగం పెంచి, వాటిని సకాలంలో పూర్తి చేసి పేషంట్లకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ) రమేష్‌రెడ్డి ఆదేశించారు. గాంధీ దవఖాన ఆవరణలో నిర్మిస్తున్న మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్), స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ (ఎస్ఓసీటీ), ఐవీఎఫ్ సెంటర్, డైట్ క్యాంటీన్ భవన నిర్మాణ పనులను గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎస్ఐడీసీ) ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం వారితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. గాంధీలో నూతన భవన నిర్మాణాలు, అభివృద్ధి పనులను షెడ్యూల్ సమయానికి పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్లు డీఎంఈ రమేశ్ రెడ్డి తెలిపారు. ఎంసీహెచ్, డైట్ క్యాంటిన్, నైట్‌షెల్టర్ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని, ఈనెలాఖరులోగా వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. హెల్త్ మినిస్టర్ హరీష్‌రావు ఆదేశాల మేరకు ఎస్ఓసీటీ నిర్మాణ పనులు మరింత ముమ్మరం చేశామని, గాంధీలో చికిత్స పొందుతున్న పేషంట్లు, ఇతర సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా 24 గంటల పాటు షిఫ్టుల వారీగా నిర్మాణ పనులు కొనసాగించేందుకు అవకాశం కల్పించామని, నిర్మాణ కార్మికులు, సిబ్బందికి కాంట్రాక్టు సంస్థ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఆస్పత్రి వైద్యులు, ఆర్ఎంఓలు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సలహాలు, సూచనలను ఇచ్చారు. గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, ఆర్ఎంఓ-1 జయకృష్ణ, టీఎస్ఎంఎస్ఐడీసీ ఈఈ శ్రీనివాస్, డీఈఈ దుర్గాప్రసాద్, ఏఈలు రాజు, వేణు, ఆర్ఎంఓలు రాము, డా. వెంకట రమణ, యోగేందర్, పద్మ పాల్గొన్నారు.




## విద్యుత్ ప్రమాదాలు, నివారణ..
# భద్రతా ప్రమాణాలపై ప్రచారం

**స్టేషన్ ఘన్‌పూర్ మే 06 (ప్రజామంటలు):** విద్యుత్ భద్రత వారోత్సవం సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు నివారణ భద్రతా ప్రమాణాలపై జనగామ జిల్లా స్టేషన్ ఘణపూర్ సబ్ డివిజన్ పరిధిలో బస్ స్టేషన్ ఆవరణలో శివుని పల్లి, మండల కేంద్రంలో జఫర్ ఘడ్ మండల కేంద్రంలోని గ్రామాలలో విస్తృతంగా శనివారం తెలంగాణ సాంస్కృతిక సారదులు విస్తృత ప్రచారం చేశారు. జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య సారథ్యంలో సాంస్కృతిక కళాబృందం గట్టగళ్ళ సంజీవ, గడిపే బాలయ్య, కారుపోతుల సోమయ్య, చందు శ్రీనివాసులు ప్రదర్శనలు ఇచ్చారు. అన్నమనేని గోపాల్ రావు, ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశానుసారంతో జనగామ జిల్లా సూపరింటెండెంట్ తంగళ్ళపల్లి వేణుమాధవ్, సారథ్యంలో ఘనపూర్ డివిజన్ రథసారథి మలోత్ హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో జి. సత్యనారాయణ, పులి చంద్రమోహన్, జాఫర్ గడ్ ఎఈ కొండా విశ్వ సాహితీ సమక్షంలో భూక్య బాలు, నీలం ఐలేష్, రాజేందర్, పెద్ది రెడ్డి, రంజిత్, అన్వర్ లక్పతి, శ్రీధర్ సుధాకర్, ఫోర్మెన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## బి.టి. రోడ్డు నిర్మాణానికి
## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో 60 లక్షల నిధులతో జగిత్యాల నుండి అల్లీపూర్ వయా కండ్లపల్లి కి బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పి చైర్పర్సన్ దావ వసంత. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చందా రజిత శేఖర్, స్వరూప గోపి, తిరుపతి, దామోదర్, ఎంపీటీసీ లు ఆరే సౌజన్య తిరుపతి, సారిక గంగాధర్, పాక్స్ చైర్మెన్ రాజ లింగం, జగిత్యాల అల్లిపూర్, కిష్టంపెట్, కండ్లపల్లి, జగిత్యాల నాయకులు, ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు
# సద్వినియోగం చేసుకోండి

**ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య**

**జనగామ మే 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామంలో కంటి వెలుగుల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కాంర్యక్రమంలో నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య మాట్లాడుతూ....గ్రామస్తులందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, గ్రామ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు ఏఎన్ఎం సుగుణ, ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన
# బీజేపీ సీనియర్ నాయకుడు

**పరామర్శించిన జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్)**

**ఎల్కతుర్తి మే 06 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బీజేపీ సీనియర్ నాయకులు, తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గాజుల ఐలయ్య





కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్), బిజెపి మండల అధ్యక్షులు. అనంతరం ఆయన మృతికి గల కారణాలు తెలుసుకొని, పార్టీ సీనియర్ నాయకులు ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అని, వారి అత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో దైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.



ఎల్కతుర్తి హైవే రోడ్డుపై అతివేగంగా వెళ్లిన కారు బోర్ల పడినది ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి కాకపోవడం కార్లో ఉన్నవాళ్ళు, చూసిన వారంతా ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అతివేగమే ప్రమాదకరమని చూసినవారు గుసగుస లాడారు.

## కే.యూ. పార్ట్ టైం అధ్యాపకురాలు
# 'పుప్పాల మాలతి'కి డాక్టరేట్

**హనుమకొండ మే 06 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ సైకాలజీ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకురాలుగా పని చేస్తున్న పుప్పాల మాలతి కి పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ సైకాలజీ విభాగంలో "ఇంపాక్ట్ ఆఫ్ సెల్ఫ్ ఎఫికసీ, సెల్ఫ్ ఎస్టీమ్ అండ్ అచివ్ మెంట్ మోటివేషన్ ఆన్ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఏమాంగ్ స్కూల్ టీచర్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేశారు.





# సమస్యలపై పోరాడే సంఘటిత శక్తి ఏదీ!

కర్నాటక ఎన్నికల్లో ఇప్పుడు ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా సాగుతున్నారు. విపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్న కెసిఆర్, బీహార్ సిఎం నితీశ్ కుమార్, మమతా బెనర్జీ, లెఫ్ట్ నేతలు ఎవరు కూడా ఇక్కడ బిజెపిని ఓడించేందుకు కలసికట్టుగా పోరాడుదామన్న సంకల్పాన్ని ప్రకటించలేదు. అంతుకుముందు జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఇదే తీరు కొనసాగింది. మోడీ కోరుకుంటున్న విధంగానే విపక్షాలు ఆచరించి చూపిస్తున్నాయి. తమలో ఐక్యత కొరవడిందన్న విషయాన్ని ప్రజలకు గట్టిగా చెబుతున్నాయి. అంతెం దుకు ఢిల్లీ కేంద్రంగా మహిళా రెజ్లర్లు ఆందోళన చేస్తున్నా వారికి అండగా నిలిచి పోరాడాలన్న కనీస జ్ఞానం కూడా విపక్షాల్లో లోపించింది. ఈ ఒక్క విషయం చాలు బిజెపిని నిలదీయడానికి. కానీ ఏదీ వారికి తీరికే లేదు. ఏదో వెళ్లామా అంటే వెళ్లామన్న తీరులో కొందరు వెళ్లి మద్దతు ప్రకటించారు.జాతీయ, అంతర్జాతీయ వేదికలపై భారత్ కీర్తి పతాకాలను రెపరెపలాడించిన కుస్తీ వీరులపై ఢిల్లీ పోలీసులు అమా నుషంగా ప్రవర్తించారు. జంతర్‌మంతర్ వద్ద శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లపై లాఠీ ఝుళిపిం చారు. పోలీసులు తప్ప తాగి వి(వ్ర)వీగారని రెజ్లర్లు ఆరో పిస్తుండగా..బీజేపీ వైఫల్యం వల్లే ఈ ఘటన జరిగిం దంటూ విపక్షాలు దుమ్మెత్తి పోశాయి. ఢిల్లీ మహిళా కమిషన్ కూడా ఈ ఘటనపై సీరియస్ అయ్యింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమను లైంగికంగా వేధిస్తున్నాడంటూ ఓ మైనర్ సహా.. పలువురు మహిళా రెజ్లర్లు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఏప్రిల్ 23 నుంచి వారు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారు. వారికి దిగ్గజ కుస్తీవీరులు, మాజీ రెజ్లర్లు మద్దతు ప్రకటిస్తూ ఆందోళనలో పాల్గొం టున్నారు. అయినా ఆ బిజెపి ఎంపిపై చర్య తీసుకోవాలని, మహిళా రెజ్లర్లకు మద్దతుగా ఉమ్మడిగా పోరాడాలన్న చలనం విపక్షాల్లో కానరావడం లేదు. ఈ విషయాన్ని అంతా కలసి మహిళా రాష్ట్రపతి ముందుకు తీసుకుని వెళ్లవచ్చు. నిజానిజాలను విచారించాలని కోరవచ్చు. బిజెపి ఎంపిపై చర్యలకు గట్టిగా పట్టుబట్టే అవకాశం ఉన్నా.. విపక్ష పార్టీలే పెద్దగా సీరియస్‌గా తీసుకోవడం లేదు. మహిళా రెజ్లర్లకు అండగా పోరాడాలన్న కనీస నైతికతను కూడా మహిళా ఎంపిలు కనబర్చడం లేదు. ఎందుకంటే వారికి రాజకీయాలను మించిన సమస్య మరోటి లేదు కనుక. అంతెందుకు.. కర్నాటకలో బిజెపి గడ్డుకాలం ఎదుర్కొంటోందంటున్న నేతలే కలసి పని చేయడానికి ముందుకు రాలేదు. కర్నాటకలో కాంగ్రెస్, జెడిఎస్ ఎవరికి వారే అన్నట్లుగా పోటీ చేస్తున్నారు. ఇదే ఇప్పుడు బిజెపికి కలసివచ్చేదిగా ఉంది.అక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తున్నా...నేతలు అవినీతి లో కూరుకుపోయారు. బిజెపి అవినీతిని ఎలుగెత్తాల్సిన పార్టీలు ఉమ్మడి కార్యాచరణ చేయడం లేదు. ఎందుకంటే అవినీతిలో అన్ని పార్టీల నేతలదీ ఒకటే దారి. మరోవైపు జాతీయ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర పోషించడాన్ని పలు ప్రాంతీయ పార్టీలు అంగీకరించే పరిస్థితిలో లేవు. అయితే కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో రాజీ ధోరణి అవలంబించడానికి సిద్ధంగానే ఉంది. కాంగ్రెస్, బీజేపీ లకు సమదూరం అంటూ కేసీఆర్, మమతా బెనర్జీ, కేజీవ్రాల్



వంటివారు ప్రకటిస్తూనే ఉన్నారు. అయితే రాహుల్ గాంధీకి సంఘీభావం తెలపడం కోసం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశానికి ఈ మూడు పార్టీల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ పరిస్థితుల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ సంఘటితం కావాలంటే జయప్రకాశ్ లాంటి అనుసంధానకర్త కావాలి. అంత నిజాయితీగా ఉండి విపక్షాలను నడిపించే సత్తా ఉన్న లేదా..గట్టిగా అదిలించే వ్యక్తి ఎవరూ లేరు. ఎందుకంటే ఐక్యత కోరుకుంటున్న వారంతా ప్రధాని పదవిని కోరుకుంటున్న వారే. కర్నాటకలో కూడా కుమారస్వామి, సిద్దరామయ్య, డికె శివకుమార్ తదితరులంతా సిఎం పదవిపై కన్నేసిన వారే. అందుకే విపక్షాల ఐక్యత అన్నది ఎండమావిగా మారుతోంది. నిజానికి కాంగ్రెస్ లేకుండా ప్రతిపక్షాల ఐక్యత సాధ్యం కాదు. ఆ విషయం అన్ని పార్టీలకు తెలుసు. అన్ని పార్టీలు కూడా కాంగ్రెస్ మద్దతుతో ప్రధాని గద్దెపై ఒక్కసారయినా ఎక్కాలని చూస్తున్నవే. ఇలా చేసే చరణ్ సింగ్, చంద్రశేఖర్, విపిసింగ్ లాంటి వారు ప్రధాని పదవిని అధిష్టించినా.. దేశాన్ని పాలించే సత్తా లేదని నిరూపిం చుకున్నారు. ఒకవేళ కలిసినట్లు కనిపించినా ప్రస్తుతం మోడీ నాయకత్వంలో ఉన్న బీజేపీని ధీటుగా ఎదుర్కో లేరు. కాంగ్రెస్ పార్టీ కూడా నిస్వార్థంగా పోరాడాలన్న సంకల్పాన్ని కూడా ప్రకటించడం లేదు. మొత్తంగా చెప్పాలంటే భారతదేశంలో ఇప్పుడున్న పార్టీలకు లేఆ నేతలకు దేశాన్ని పాలించే సత్తా లేదు. అలావుంటే ఆయా రాష్ట్రాల్లో అధికారం లో ఉన్న నేతలు విప్లవాల సాధించేవారే.

రాష్ట్రాల రూపురేఖలు మారేవు. ఈ విషయంలో ఎంతో కొంత తెలంగాణ ముందున్నా..అనేక అవినీతి మరకలు కెసిఆర్ కుటుంబాన్ని వెన్నాడు తున్నాయి. అందుకే విపక్షాల ఐక్యతను సాధించే విషయమై కేసీఆర్, మమతా బెనర్జీ, కేజీవ్రాల్,నితీశ్ కుమార్ లాంటి వారికి నచ్చజెప్పగల నాయకుడు కానారావడం లేదు. అయితే విభేదాలను పక్కన పెట్టి ఇష్టం ఉన్నా లేకపోయినా కాంగ్రెస్‌తో కలవాల్సిన పరిస్థితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపక్షాలకు కల్పిస్తున్నా..దాన్ని అందిపుచ్చుకోవడం లేదు. కేంద్ర ఏజెన్సీలకు భయపడి ప్రతిపక్షాలన్నీ ఏకమవుతు న్నట్లు కనిపించినా.. ఎవరికి వారు పదవీకాంక్షతో అడుగు ముందుకు వేయడం లేదు. ఎందుకంటే తమ అవినీతి కేసుల భయం నేతలందరినీ వెన్నాడుతోంది. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోదీ సైతం కేంద్ర ఏజెన్సీల నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్న వారే. షాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో నాటి గుజరాత్ ముఖ్యమంత్రి మోదీ పేరు చెప్పాలని సీబీఐ అధికారులు అప్పట్లో తనపై ఒత్తిడి తెచ్చారని ప్రస్తుత కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొద్దిరోజుల క్రితం వెల్లడించారు. నాటి అనుభవాల నుంచి ఉత్పన్నమైన పగ, ప్రతీకారాలు ప్రధాని మోదీని కుదురుగా ఉండనివ్వడం లేదు. పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి శిక్ష పడటానికి, ఆ వెంటనే ఆయనను అనర్హుడిగా ప్రకటించ డానికి మోదీ కక్షపూరిత రాజకీయాలే కారణమని చెప్పక తప్పదు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కూడా ఇలాగే భావించింది. 2014లో ఓటమి తర్వాత ఆ పార్టీ ఎంత దుర్బలంగా తయారైందో చూస్తున్నాం. నరేంద్ర మోదీ ఇంత బలమైన నాయకుడిగా ఆవిర్భవిస్తారని విపక్షాలు ఊహించి ఉండవు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసులు, విచారణ బెడదను స్వయంగా అనుభవించిన మోదీ, ఇప్పుడు ప్రధానిగా ప్రత్యర్థులను తొక్కివేయడానికి అదే సూత్రం ఎంచుకున్నారని అనుకోవాల్సిందే. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తనను వేధించి నందువల్లే ప్రధానమంత్రి స్థాయికి చేరుకోవాలన్న పట్టుదల మోదీకి ఏర్పడి ఉండవచ్చు. ఇప్పుడు మోదీ నుంచి వేధింపులకు గురవుతున్న నేతలంతా కూడా ఎవరికి వారు ప్రధాని కావాలని యోచిస్తున్నారు. అందుకు ఉమ్మడిగా పోరాడేందుకు కలసి రావడం లేదు. కాలం కలసి వస్తే తామే ప్రధాని అవుతామన్న భ్రమల్లో అందరూ ఉన్నారు. అందుకే విపక్షాల ఐక్యత అన్నది సాధ్యం కాదని తేల్చేస్తున్నారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నక్క బెడద

ఒక నక్క కుందేలు లేని సమయంలో దాని పిల్లలను ఎత్తుకొని పోవడానికి దాని బొరియ వద్దకు వచ్చింది. అప్పుడే బయటకు వచ్చిన కుందేలు పిల్లలు దాన్ని చూసి వేగంగా లోపలికి వెళ్ళిపోయాయి . వెంటనే ఆ తర్వాత వచ్చిన తల్లితో అవి నక్క వచ్చిన సంగతిని చెప్పాయి . కుందేలు వాటిని ధైర్యంగా ఉండండని చెప్పి తాను ఆహారానికి బయటకు పోవడమే మానుకొంది.

కొన్ని రోజుల తర్వాత కుందేలు తిరిగి ఆహారానికి వెళ్లింది. అప్పుడు కూడా నక్క కుందేలు పిల్లల్ని ఎత్తుకొని పోవడానికి వచ్చింది . అది గమనించిన ఆ పిల్లలు భయంతో వణికిపోయి వెంటనే లోపలికి వెళ్లి



ఇంటికి వచ్చిన తర్వాత తల్లికి ఆ సంగతి చెప్పాయి. అప్పుడు కుందేలు సింహం వద్దకు వెళ్లి తాను లేనప్పుడు నక్క తన పిల్లల్ని ఎత్తుకపోవడానికి వస్తున్నదని నక్క పై ఫిర్యాదు చేసింది. కుందేలు మాటలు విన్న సింహం నక్క అటువంటిది కాదని దానికి వత్తాసు పలికింది . అయినా తాను వచ్చి చూస్తానని మరునాడు సింహం కుందేలు బొరియ వద్దకు వెళ్ళింది. ఆ రోజు నక్క అక్కడకు రానేలేదు .

ఆ తర్వాత తన వద్దకు వచ్చిన కుందేలుతో సింహం" నేను చెప్పలేదా! ఆ నక్క చాలా మంచిది. నీవు చాలా తొందరపడ్డావు. నేను నీ మాటలు నమ్మి అక్కడికి వెళ్లాను . అక్కడకు నక్క రానే లేదు "అని అంది .

మళ్లీ కొన్ని రోజులకు కుందేలు లేని సమయం చూసి తిరిగి నక్క కుందేలు పిల్లల్ని ఎత్తుకొని పోవడానికి వచ్చింది. అప్పుడు కూడా కుందేలు పిల్లలు జాగ్రత్తపడి లోపలికి వెళ్లి తల్లి వచ్చిన తర్వాత జరిగిన విషయం చెప్పాయి. కుందేలు నక్క రావడం అబద్ధమని పిల్లల్ని దూషించింది. అప్పుడు దాని పిల్లలు ఏడుస్తూ "అమ్మా! మేము ఎప్పుడూ నిజమే చెబుతున్నాము. మాలో ఒక్కరంటే అబద్ధం ఆడుతారని అనుకోవచ్చు కానీ మేము అందరం అబద్ధాలు ఆడతామా! మా మాటలు నీవు నమ్మడం లేదు "అని అన్నాయి.అప్పుడు కుందేలు కన్నీళ్ళతో పిల్లలను ఊరడించింది.

అది తిరిగి సింహం వద్దకు నక్క లేని సమయంలో వెళ్లి నక్క మళ్ళీ తన పిల్లలను ఎత్తుకొని పోవడానికి వస్తున్నదని దానిపై ఫిర్యాదు చేసింది . అప్పుడు సింహం "సరే! నేను రేపు మళ్లీ మీ బొరియ దగ్గరనే కావలుండి చూస్తాను" అని అంది. మర్నాడు సింహం మళ్లీ కుందేళ్ల బొరియ వద్దకు వచ్చింది . అక్కడకు నక్క జాడనే లేదు. సింహం విసుగు చెంది తిరిగి వెళ్లిపోయింది.

మరికొన్ని రోజులకు మళ్ళీ నక్క కుందేలు లేని సమయంలో బొరియ వద్దకు వచ్చింది . అప్పుడు కుందేలు పిల్లల్లోని ఒక బుజ్జి కుందేలు మెల్లగా లోపలి నుంచి బయటకు వచ్చి గమనించింది . అప్పుడు నక్క ఒక కాకితో మాట్లాడుతున్నది. అది వెంటనే తిరిగి లోపలికి వెళ్లింది. తల్లి రాగానే ఆ కుందేలు పిల్లలు నక్క గురించి దానికి చెప్పాయి. కుందేలు వాటి మాటలను నమ్మలేదు. అప్పుడు తెలివిగల ఆ బుజ్జి కుందేలు " అమ్మా! ఒక కాకి ఆ నక్కతో మాట్లాడడం నేను చాటుగా గమనించాను . బహుశా నీవు ఆహారం కొరకు వెళ్లిన సమాచారం ఆ కాకి ఈ నక్కకు చేరవేస్తున్నదేమోనని నా అనుమానం. లేకుంటే నీవు లేని సమాచారం ఈ నక్కకు ఎలా తెలుస్తుంది? అలాగే మరునాడు సింహం వచ్చే సమాచారం కూడా నక్కకు కాకి చేరవేస్తున్నదేమోనని కూడా నా సందేహం. అది తొందరగా ఎగిరే పక్షి కదా! "అని అంది.

కుందేలుకు విషయం అర్థమైంది. ఇదంతా కాకి తమకు చేస్తున్న కీడు అని గ్రహించింది. వెంటనే కాకి ఆట కట్టించడానికి తన మిత్రుడైన చిలుక సాయాన్ని కోరింది. చిలుక రేపు కాకి నక్కకు సమాచారం ఇచ్చిన తర్వాత దానిని దూరంగా తీసుకుని వెళతానని చెప్పింది. సింహాన్ని అదే రోజున వచ్చేటట్టు చేయమని అది కుందేలుకు చెప్పింది. కుందేలు వెంటనే వెళ్లి సింహానికి నక్క గురించి తెలిపి కాకి ఈ సమాచారం నక్కకు చేరవేస్తున్నదని తెలిపింది. మీరు రేపే వెంటనే రావాలని అది సింహాన్ని ప్రార్థించింది. అప్పుడు సింహం కుందేలుతో " సరే! ఇక చివరిసారి మాత్రమే నేను వస్తాను . మరొకసారి నీవు ఫిర్యాదు చేసినా పట్టించుకోను" అని అంది. అందుకు కుందేలు సరేనంది. మరునాడు కుందేలు ఆహారం కొరకు వెళ్లినట్టు వెళ్లగానే, కాకి నక్కకు సమాచారం తెలిపింది. వెంటనే చిలుక కాకిని దూరంగా తీసుకుని వెళ్లింది. సింహం ఆ రోజు వస్తున్న విషయం తెలియని నక్క అక్కడకు వచ్చింది. అప్పుడే సింహం అక్కడికి వచ్చి నక్కని చూసింది. సింహాన్ని చూసిన నక్క వెంటనే దూరంగా మరో అడవికి పారిపోయింది. వెంటనే అక్కడికి చాటు నుండి వచ్చిన కుందేలు "చూశారా మృగరాజా! ఈ కాకి ఆ నక్కకు సమాచారం అందిస్తున్నది.

అందుకే నా నేస్తమైన చిలుక కాకిని దూరంగా తీసుకుని వెళ్లింది. మీరు ఈ రోజే వస్తున్న సంగతి ఈ నక్కకు, కాకి తెలిపే అవకాశం లేకుండా పోయింది. మీరు ఆలస్యం చేయకుండా ఈరోజే వెంటనే వచ్చారు కనుక ఈ నక్క మీకు దొరికిపోయింది" అని అంది. నక్క పీడ విరగడయినందుకు కుందేలు మృగరాజుకు తన కృతజ్ఞతలు తెలిపింది. అలాగే తనకు సాయం చేసిన చిలుకకు కూడా తన ధన్యవాదాలు తెలిపింది.


– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,

ధర్మపురి, 99085 54535

## విశ్వజనీయ మహాత్ముడు విశ్వకవి రవీంద్రుడు

### మే 7.. రవీంద్ర కవీంద్రుని జయంతి

జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ



పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రుని బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించే వారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు.

రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవారు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష అభిమానం పెంచుకొన్నారు.ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు. విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను "గీతాంజలి" పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించారు.

రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయాన్ని" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యుదయమని భావించిన రవీంద్రుడు, "శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం" ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి... ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్పూజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు

ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతరాన్ని ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమన 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది.

దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# కర్నాటక బిజెపిలో అంతర్గగ కుమ్ములాటలు

ఒకప్పుడు కాంగ్రెస్ రాజకీయాల్లో భాగమైన అంతర్గత కుమ్ములాటలు ఇప్పుడు బిజెపి రాజకీయాల్లో కూడా భాగమయ్యాయి. కర్ణాటకలో అంతర్గత కుమ్ములాటలు ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కర్ణాటకలో బిజెపి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని తెలిసినా ఏదో రకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు బిజెపి పెద్దలు ఇప్పటినుంచే ఎత్తులు వేస్తున్నారు. అందుకే కర్ణాటకలో ఏదో రకంగా గెలిచేందుకు లేదా కాంగ్రెస్‌ను సాధ్యమైనన్ని తక్కువ సీట్లకు పరిమితం చేసేం దుకు బిజెపి ప్రయత్నిస్తోంది. ఎందుకంటే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తే ఇతర రాష్ట్రాల్లో దాని ప్రభావం పడే అవకాశం ఉంది. కర్ణాటకలో అధికారాన్ని కోల్పోతే ఇక దక్షిణాదిన ఆ పార్టీ అడుగుపెట్టే పరిస్థితులు తగ్గిపోతాయి. అంతేకాకుండా తమకు ఉత్తరాది పార్టీగానే గుర్తింపు కొనసాగుతుందనే భయం బిజెపికి లేకపోలేదు. అందువల్ల బిజెపి అగ్రనేతలు కర్ణాటక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. దక్షిణాదిన తమ ప్రాబల్యం తగ్గిపోతుందనే అభిప్రాయం వ్యాప్తి చెందకుండా ఉండేందుకు బిజెపి నేతలు నానారకాల దక్షిణాది నేతలను తమ పార్టీలో చేర్చుకుంటున్నారు. కేరళలో ఏకె ఆంటోనీ కుమారుడు అనిల్ కె ఆంటోనీ, తమిళనాడులో చక్రవర్తి రాజగోపాలాచారి మనుమడు సిఆర్ కేశవన్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని చేర్చుకోవడం ద్వారా దక్షిణాదిలో తమకు ఇంకా ఉనికి ఉన్నదని చెప్పేందుకు బిజెపి అగ్రనేతలు ప్రయత్నించారు. తాను డిమాండ్ చేసిన విధంగా సీట్లు కేటాయించేందుకు అధిష్ఠానం అంగీకరించే పరిస్థితి కనపడకపోవడంతో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప అసంతృప్తి తో ఉన్నారు. కర్ణాటక బిజెపిలో అధికార కేంద్రాలు ఎన్నో ఉన్నాయి. ప్రధాన అధికార కేంద్రమైన యడ్యూరప్ప పట్టు నుంచి బిజెపిని తప్పించేందుకు ఢిల్లీ పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతవరకు సఫలమవుతాయో చెప్పలేం. మోదీ, అమిత్ షా కర్ణాటక రాజకీయాలను శాసించాలనుకున్నా, శాసించగల పరిస్థితిలో లేరని స్థానిక రాజకీయాలు ఎరిగిన వారు చెబుతున్నారు. కర్ణాటకలో యడ్యూరప్పను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి మరో నేతకు అప్పగించడంలో మోదీ, షాలు విజయం సాధించగలిగారు కాని పార్టీకి విజయసారథ్యం వహించగలిగిన మరో నాయకుడిని వారు గుర్తించలేకపోయారు. అంతేగాక యడ్యూరప్ప ఆధిపత్యాన్ని తగ్గించలేకపోతున్నారు. తాను



మరోసారి ఎన్నికల్లో పోటీ చేయబోనని ఫిబ్రవరిలో తన 80వ జన్మదినం సందర్భంగా యడ్యూరప్ప అసెంబ్లీలో ప్రకటించారు. అయినప్పటికీ యడ్యూరప్పను విస్మరించి బిజెపి అధిష్ఠానం కర్ణాటకలో రాజకీయాలు చేయగలిగిన పరిస్థితిలో లేదు. ఉత్తరాదిన చక్రం తిప్పినట్లు దక్షిణాదిన చక్రం తిప్పడం అంత సులభం కాదని మోదీ, షా లకు ఇప్పటికీ అర్థం కావడం లేదు. నిజానికి ఉత్తరాదిన కూడా యోగి ఆదిత్యనాథ్, వసుంధర రాజే, శివరాజ్ సింగ్ చౌహాన్‌ల ఆధిపత్యాన్ని వారు తగ్గించలేకపోతున్నారు. స్థానికంగా ఉన్న సెంటిమెంట్‌ను గైరవించడం లేదు. అవినీతి నేతలను దూరం పెట్టలేక పోయారు. అయితే యెడ్యూరప్ప ప్రభావాన్ని ఆలస్యంగా అయినా గుర్తించిన నేతలు..ఎన్నికల తర్వాత యడ్యూరప్ప కుమారుడు విజయేంద్ర కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తామన్న వాగ్దానంతో అమిత్ షా శాంతిప చేశారని ప్రచారం సాగుతోంది. మిగతా రాష్ట్రాల్లో 75 ఏళ్లు దాటిన నేతల్ని ప్రక్కన పెట్టగలిగిన మోదీ, షాలు కర్ణాటకలో యడ్యూరప్ప విషయంలో అంత సాహసం చేయలేకపోయారు. ఢిల్లీ ప్రమేయం లేకుండా తన కుమారుడికి, ఇతరులకు యడ్యూరప్ప సీట్లు ప్రకటించే స్థితిని అడ్డుకోవడానికి అధిష్ఠానం గట్టి ప్రయత్నాలు చేసి విఫలం అయ్యింది.ం గత లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో బిజెపి 28 సీట్లలో 25 సీట్లు గెలుచుకుంది. మల్లికార్జున ఖర్గే, దేవెగౌడ లాంటి నేతలు సైతం మోదీ హవాలో ఓడిపోయారు. ఈ గెలుపులో యడ్యూరప్ప పాత్ర కన్నా మోదీ పాత్రే ఎక్కువ ఉన్నది. ఎందుకంటే అంతకు ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో యడ్యూరప్పకు స్వేచ్ఛ నిచ్చినప్పటికీ, సిద్దరామయ్య ప్రభుత్వం పట్ల వ్యతిరేకత కొట్టొచ్చినట్లు కనపడినప్పటికీ బిజెపి మెజారిటీ సీట్లను సాధించలేకపోయింది. అయినప్పటికీ కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు ద్వారా మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగారు. యడ్యూరప్ప కాలంలో జరిగిన అవినీతి, ఆయనపై ఉన్న కేసుల గురించి తెలిసినా ఢిల్లీ పెద్దలు మౌనంగా ఉండిపోయారు. అరాచక, అవినీతి పాలనను అరికట్టలేక పోయారు. కర్ణాటకలో వారసత్వ రాజకీయాలను, ఘోరంగా విస్తరించిన అవినీతిని అదుపు చేయలేని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ వంటి ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారసత్వ పాలనను, అవినీతిని విమర్శించడం చూస్తున్నాం.. కేంద్రంలో తొమ్మిది సంవత్సరాలకు పైగా అధికారంలో ఉన్నా బిజెపికి దక్షిణాది నాడి తెలియదని చెప్పేందుకు మాత్రమే ఈ చేరికలు దోహదం చేస్తాయి. బిజెపిలో చేరుతున్న వారిని, బిజెపి భావజాలాన్ని అభిమానిస్తున్న వారిని చూస్తుంటే రాజకీయాల్లో సైద్ధాంతిక దృక్పథం కన్నా అవకాశవాదం, స్వప్రయోజనాలే ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఏదైనా కర్ణాటక ఎన్నికల ఫలితాల తరవాత బిజెపి వ్యూహం ఏమిటన్నది తేలనుంది.

# రాహుల్‌కు కాలం కలసి వచ్చేనా?

విపక్షాలపై కేంద్ర ఏజెన్సీలను పురమాయిస్తూ.. కంటిమీద కునుకు లేకుండా చేయడంలో మోడీ ద్వయం కొంత విజయం సాధించిందనే చెప్పవచ్చు. ఇందులో అవినీతి బిజెపినేతల చిట్టా మాత్రం లేదు. కావాలనే వేధిస్తున్నారన్న భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. ఈ చర్య వల్ల రాహుల్ గాంధీలోని నాయకత్వ లక్షణాలు బయటికొస్తున్నాయి. ప్రజలు కూడా దీనిని గుర్తిస్తున్నారు. తనపై అనర్హత వేటు వేసిన తర్వాత ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాహుల్ గాంధీ చక్కగా మాట్లాడారు. ఎంపీగా రాహుల్‌కు కేటాయించిన భవనాన్ని కూడా ఖాళీ చేయాలని హుకుం జారీ చేయడం, అందుకు బదులుగా నిబంధనల ప్రకారం గడువులోపు ఖాళీ చేస్తానని ఆయన ప్రకటించడం ద్వారా రాహుల్ తన నిజాయితీ చాటుకున్నారు. గుజరాత్ కోర్టు తీర్పు, తరవాత పైకోర్టుల్లో లభించని ఊరట తదితర అంశాలన్నీ రాహుల్‌కు కలసి వస్తున్నాయి. ఎంపిగా అనర్హుడిని చేసిన తరవాత అంతోఇంతో రాహుల్ పట్ల అభిమానం పెరిగింది. ఓ రకంగా ప్రధాని మోదీ ఇమేజ్‌కి నష్టం కలిగించాయని చెప్పవచ్చు.అయితే నెహ్రూ కుటుంబాన్ని పార్లమెంట్ గడప తొక్కకుండా చేయాలన్న పట్టుదలలో మోడీ ఉన్నారని చెప్పవచ్చు. రేపటి ఎన్నికల్లో ఈ సూత్రాన్ని ఆచరించవచ్చు. తాను ఒకప్పుడు రైల్వే ప్లాట్‌ఫాంపై టీ అమ్ముకొని పొట్ట పోషించుకున్నానని చెప్పుకొంటున్న ప్రధాని మోదీకి సామాన్య ప్రజల సమస్యల కన్నా...రాజకీయం ఎక్కువయ్యింది. ఆ స్థాయి నుంచి దేశ ప్రధానిగా దేశ రాజకీయాలలో తిరుగులేని శక్తిగా ఎదిగినందుకు ప్రజలకూ ఎంతో కృతజ్ఞుడై ఉండాలి. అయితే దురదృష్టవశాత్తు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాల్సిన నరేంద్ర మోదీలో అహం ప్రవేశించిందన్న భావన సర్వత్రా వ్యాపించింది. దీర్ఘకాలం అధికారంలో ఉన్నవారిలో సహజంగానే అవలక్షణాలు ప్రవేశిస్తాయేమో! రెండు దశాబ్దాలకు పైగా నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా అధికారంలోనే ఉన్నారు. ఒకప్పుడు తాను బీజేపీ అగ్రనాయకులైన వాజపేయి, ఎల్.కె.ఆద్వాణి వంటి వారికి అనుచరుడిగా, సహాయకుడిగా పరిచర్యలు చేసిన విషయం మోదీ మరచిపోయాడు. అధికారంలోకి రాగానే అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి ఉద్దండులను పక్కన పెట్టారు. రాహుల్ గాంధీ విషయంలో మోడీ హుందాగా వ్యవహరించి ఉంటే ప్రతిపక్షాల మధ్య ఐక్యతకు పునాదులు పడేవికావు. నిజానికి 2024 ఎన్నికల్లో కూడా ప్రధాని మోదీ విజయానికి



తిరుగుండదన్న అభిప్రాయం మొన్నటిదాకా ఉంది. అయితే ఇందిరాగాంధీ లాంటి వారే మట్టి కరిచారు. ప్రాంతీయ పార్టీల నాయకులను నయానో భయానో దారిలోకి తెచ్చుకున్నందున సంతృప్తి చెంది ఉండాల్సింది. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉనికే ఉండకూడదు అనుకోవడం మాత్రం సరికాదు. ఒకప్పుడు బీజేపీ ఉనికిని కాంగ్రెస్ సహించేది కాదు. ఇప్పుడు ఆ పార్టీ పరిస్థితి ఏమిటన్నది చూస్తున్నాం. రేపు బీజేపీ పరిస్థితి ఎలా ఉంటుందో కూడా చెప్పలేం. అధికారంలో ఉన్నప్పుడు అంతా పచ్చగానే కనిపిస్తుంది. కానీ ప్రజలు తలచుకుంటే ఏమైనా చేయవచ్చు. అధికధరలు, జిఎస్టీ వాయింపులు, పెట్రో ధరలు ప్రజలను సూదుల్లా పొడుస్తున్నాయి. వీటిని భరించే శక్తి లేనప్పుడు తిరుగుబాటు గురించి ఆలోచిస్తారు.

## భార్యాబిడ్డలను ఆస్పత్రిలో వదిలేసిన ప్రబుద్ధుడు

### వారమైనా జాడలేని నిజామాద్‌కు చెందిన వ్యక్తి

హైదరాబాద్,మే6,(ప్రజా మంటలు) :జీవితాంతం కలిసి ఉంటానని ప్రమాణం చేసిన భర్త ఆస్పత్రిలో వదిలి వెళ్లిపోయాడు. పుట్టిన బిడ్డ పురిట్లోనే దూరమయ్యింది. అనారోగ్యంతో ఆమెకు తోడు ఎవరూ లేక పసివాడైన కొడుకు సేవలు చేస్తు న్నాడు. నాన్న నువ్వెక్కడున్నావ్.. అని ఆ బాలుడు ఏడుస్తుంటే అక్కడున్నవారంతా చలించిపోయారు. ఆస్పత్రి సెక్యూరిటీ గార్డులు భోజనం పెట్టించి ఓదార్చారు. డెలివరీ కోసం ఆస్పత్రికి తీసుకొచ్చిన భార్యను, ఆరేండ్ల బాలుడిని వదిలి పారిపోయిన ఘటన గాంధీ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. నిజామాబాద్‌కు చెందిన గంగాధర్, మాధవి దంపతులు..ఈనెల 1న గంగాధర్ తన భార్య మాధవిని డెలివరీకోసం ఆరేళ్ల కొడుకు సాత్విక్‌తో గాంధీ ఆస్పత్రికి తీసుకొచ్చాడు. పుట్టిన బిడ్డ చనిపోయింది. ఆనారోగ్యం కారణంగా మాధవి ఆపస్మార స్థితిలోకి వెళ్లిపోగా..వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. అప్పటి నుంచి గంగాధర్ కనిపించకుండా పోయాడు.గంగాధర్ ఇప్పుడే వస్తానని ఆరేళ్ల కుమారుడి చెప్పి బయటికి వెళ్లిపోయాడు..ఐదు రోజులు గడుస్తున్నా తిరిగి రాకపోవడంతో సాత్విక్ తల్లికి సపర్యలు చేస్తున్నాడు. 'నాన్న ఎక్కడున్నావ్ అంటూ ఆ బాలుడు ఏడుస్తుంటే' అక్కడున్నవారంతా చలించిపోయారు. సెక్యూరిటీ గార్డులు సాత్విక్‌కు భోజనం పెట్టించి ఆదరించారు.

## రైతులకు మద్దతుగా పొంగులేటి భారీ ర్యాలీ

### రైతులను ఆదుకోవడంలో విఫలంఅంటూ విమర్శలు

ఖమ్మం,మే6,(ప్రజా మంటలు) :ఇప్పటి వరకు ఆత్మీయ సమ్మేళనాలు, పరామర్శలు, ఓదార్పుయాత్రలతో ప్రజల్లోకి వెళ్లిన బీఆర్ఎస్ బహిష్కృతనేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ప్రజాసమస్యలపై పోరుబాట పట్టారు. అకాలవర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం రైతుభరోసా ర్యాలీకి శ్రీకారం చుట్టారు. జిల్లావ్యాప్తంగా రైతులను సమీకరించి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంనుంచి కొత్త కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ



నిర్వహించారు. అకాలవర్షాలతో జిల్లా రైతులు భారీస్థాయిలో పంటలు నష్ట పోయారని, వారిని ఆదుకోవాలని, ఎకరానికి రూ.30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యం, మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తదితర డిమాండ్లతో ఆయన ఈ ర్యాలీని చేపట్టారు. అనంతరం కొత్తకలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి రైతుసమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ రైతు భరోసా ర్యాలీకి అధికసంఖ్యలో రైతులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కెసిఆర్ విఫలమయ్యారని అన్నారు. ఇస్తానన్న పదివేల సాయం కూడా అందివ్వలేదన్నారు.

## రైస్‌మిల్ సిబ్బందిపై చేయిచేసుకున్న ఎమ్మెల్యే

### గంప గోవర్ధన్ తీరుకు నిరసనగా మిల్లర్ల బంద్

కామారెడ్డి,మే6,(ప్రజా మంటలు) : రైస్‌మిల్ సిబ్బందిపై ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రెడ్డి చేయి చేసుకున్నాడు. కామా రెడ్డి జిల్లా భిక్నూర్ మండలం పెద్దమల్లారెడ్డిలో ఘటన వెలుగుచూసింది. అంతకుముందు రైస్‌మిలర్లు తడిసిన ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ రైతులు కొందరు ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో నేరుగా రైస్‌మిల్‌కు వెళ్లారు ఎమ్మెల్యే. ధాన్యం కొనుగోలుపై రైస్‌మిల్ సిబ్బందిని ప్రశ్నించారు. అయితే సిబ్బంది నిర్లక్షపు సమాధానంపై కోపం తెచ్చుకున్న గంప గోవర్ధన్.. సిబ్బందిపై దాడి చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గుమస్తాపై దాడికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా బంద్ పాటిస్తున్నారు రైస్ మిల్ వ్యాపారస్తులు. అకాల వర్షాలతో పంట కోసిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ పంట కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం పంట కొనుగోలు ప్రారంభించారు. రాష్ట్రంలో కొందరు మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా రనే విమర్శలున్నాయి. ఎప్పటికప్పుడు ధాన్యానికి సంబంధించిన సీఎమ్మార్ (బియ్యం)ను సకాలంలో డెలివరీ చేయాల్సిన బాధ్యత మిల్లులపై ఉన్నది. కానీ కుంటిసాకులు చెప్తూ ప్రతీ సీజన్‌లో సీఎమ్మార్‌ను ఆలస్యం చేస్తున్నారు. ఓవైపు సీఎమ్మార్ అందించడంలో మిల్లర్లు ఆలస్యం చేస్తుంటే మరోవైపు గడువు పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ససేమిరా అంటున్నది.

## సచివాలయం వద్ద రాజాసింగ్‌కు చేదు అనుభవం

### మంత్రి ఆహ్వానం ఉన్నా అనుమతించని సెక్యూరిటీ

### పిలిచి అవమానించారన్న రాజాసింగ్

హైదరాబాద్,మే6,(ప్రజా మంటలు) : తెలంగాణ కొత్త సచివాలయం వద్ద ఎమ్మెల్యే రాజాసింగ్‌కు చేదు అనుభవం ఎదురైంది. బుల్లెట్ బండిపై వచ్చిన రాజాసింగ్ ను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గ్రేటర్ ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన్ను సచివాలయంలోకి అనుమతించలేదు. దీంతో రాజాసింగ్ అక్కడి నుంచి వెనుదిరిగారు. సచివాలయంలోకి వెళ్లకుండా తనని అడ్డుకోవడంపై రాజాసింగ్ మండి పడ్డారు. సిటీ ఎమ్మెల్యేలతో మీటింగ్ ఉందని మంత్రి తలసాని పిలిస్తేనే సచివాలయానికి వచ్చానని రాజాసింగ్ అన్నారు. ఎమ్మెల్యేలకే సచివాలయంలోకి అనుమతి



లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రజల డబ్బుతో కట్టిన సచివాలయంలోకి ప్రజా ప్రతినిధులను అనుమతించక పోవటం సిగ్గుచేటన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో సచివాలయంలో గ్రేటర్ ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రాజాసింగ్‌కు కూడా ఆహ్వానం పంపారు. ఇదే విషయాన్ని మంత్రి పేషీ కూడా చెబుతుతోంది. అయితే తాము ఆహ్వానం పంపామని, రాజాసింగ్ గేటు వరకు వచ్చి వెళ్లిపోయారని మంత్రి పేషీ ప్రకటించింది.

# కర్నాటకలో చివరి దశకు ఎన్నికల ప్రచారం

- బెంగుళూరులో ప్రధాని మోడీ మెగా రోడ్‌షో
- రోడ్డు షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- పూలు చల్లుతూ..అభివాదం చేస్తూ సాగిన ప్రధాని



బెంగళూరు,మే6,(ప్రజా మంటలు) : కర్ణాటకలో ఎన్నికలు సమీపిస్తోన్న నేపథ్యంలో... రాజకీయ పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. చివరి దశకు చేరుకున్న ఈ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ స్వయంగా రంగంలోకి దిగారు. ఇప్పటికే అనేక సభల్లో ప్రసం గించారు. తాజాగా బెంగళూరులో భారీ రోడ్ షో నిర్వ హించారు. ప్రధాని రోడ్ షో అత్యంత అట్టహాసంగా ప్రారంభమైంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ భారీ రోడ్ షో 13 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 26 కిలోమీటర్ల మేర సాగింది. ఇది మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రోడ్ షో జేపీ నగరంలోని బ్రిగేడ్ మిలీనియం నుంచి బెంగళూరు సెంట్రల్‌లోని మల్లేశ్వరంలోని మారమ్మ సర్కిల్ వరకు చేపట్టారు. ప్రధాని మోడీ చేపట్టిన ఈ భారీ రోడ్ షోకు.. బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అశేష జన వాహిని మధ్య ఈ రోడ్ షో సాగుతుండగా.. ప్రధాని మోడీ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్న ప్రజలు, పార్టీ కార్యకర్తలు ప్రధాని మోడీపై పువ్వులు చల్లుతూ మద్దతు పలికారు. ఈ క్రమంలోనే అధికారులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. బెంగళూరులోని దాదాపు 34 రోడ్లను మూసివేసినట్టు తెలుస్తోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలు మోహరించి, పరిస్థితిని అదుపులో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు. ఇంతకుముందు మే 6న 10 కిలోమీటర్లు, 7న 26 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించాలని భావించారు. కానీ ఆదివారం నీట్ పరీక్ష వల్ల ఉన్నందువల్ల ఇవాళ 26 కిలోమీటర్ల రోడ్ షో నిర్వహిస్తుండగా.. ఆదివారం తిప్పసంద్రలోని కెంపేగౌడ విగ్రహం నుంచి ట్రినిటీ వరకు 10 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించనున్నారు.

ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు ఇది జరగనుంది. మొత్తం రెండు రోజుల పాటు కర్ణాటకలో మోదీ రోడ్ షో జరగనుంది. ఈ సందర్భంగా ఆయన ట్విట్టర్ వేదికగా.. కర్ణాటక అభివృద్ధిని గురించి ప్రస్తావించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా.. ఇప్పటి వరకు తాము చేసిన పనులను వివరిస్తూ.. తదుపరి ప్రభుత్వం ఏర్పాటైతే ఏం చేస్తామనేది వివరిస్తూ మోడీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఇక కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే బీజేపీతో సహా పలు పార్టీలు రోడ్ షోలు, ర్యాలీలు చేస్తున్నాయి. రాజకీయ పార్టీలన్నీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. కాగా కర్ణాటకలో రెండోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు బీజేపీ తీవ్రంగా కృషి చేస్తోంది. ఇదిలా ఉండగా కర్ణాటకలో 15వ అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో మే 10, 2023న నిర్వహించబడతాయి. ఎన్నికల ఫలితాలు మే 13, 2023న ప్రకటించబడతాయి.

# నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం : 303 గ్రాముల కొకైన్ సీజ్

### నలుగురితో కూడిన గ్యాంగ్‌ను అరెస్ట్ చేశాం

### సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడి

హైదరాబాద్,మే6,(ప్రజా మంటలు) : హైదరాబాద్ నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. డ్రగ్స్ ఫెడ్లింగ్ చేస్తున్న నలుగురితో కలిసిన గ్యాంగ్‌ను అరెస్ట్ చేశామని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. 303 గ్రాముల కొకైన్ సీజ్ చేశామని తెలిపారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. ఈ డ్రగ్స్ ముఠాకు కింగ్ పిన్‌గా చింతా రాకేష్ అనే వ్యక్తి వ్యవహరిస్తు న్నాడని వెల్లడించారు. చింతా రాకేష్ లోకల్‌గా ఇద్దరు పెడ్లర్‌లను హైర్ చేసుకున్నాడని తెలిపారు. చింతా రాకేష్ గోవాకు వెళ్ళినపుడు నైజీరియన్స్ గాబ్రియేల్, విక్టర్‌తో పరిచయం ఏర్పడింది.. గోవాలో ఓసారి కొకైన్ తీసుకున్నాడు... క్రమంగా డ్రగ్స్‌కు రాకేష్ అడిక్ట్ అయ్యాడు. ఏ1 రాకేష్ రోషన్ డ్రై ఫ్రూట్స్ వ్యాపారం చేసి నష్ట పోయాడు. రాకేష్ గాబరియాల దగ్గర కొకైన్ గ్రాముకు 7వేల రూపాయలకు కొని.. హైదరాబాదులో గ్రాముకు18 వేల చొప్పున విక్రయిస్తున్నాడన్నారు. బాచుపల్లికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తిని సహ పెడ్లర్‌గా నియమించుకున్నాడు. శ్రీనివాస్ రెడ్డి కూడా వ్యాపారంలో నష్టపోయాడు. రాకేష్ శ్రీనివాస్ రెడ్డిని గోవాకు పంపి అతని ద్వారా నగరానికి తెప్పించేవాడు. శ్రీనివాస్ విక్రయించడంతో పాటు కమిషన్‌ను రాకేష్‌కు ఇచ్చేవాడు. సూర్య ప్రకాష్ అనే మరో వ్యక్తిని కూడా రాకేష్ సహ పెడ్లర్‌గా నియమించుకున్నాడు. రాకేష్ సూచన మేరకు సూర్య ప్రకాష్ 23 గ్రాముల కొకైన్ తీసుకువచ్చాడు. అందులో ఆరు గ్రాములు శ్రీనివాస్ రెడ్డికి ఆరు గ్రాములు రాకేష్ కు ఇచ్చాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్‌కు డిమాండ్ ఉందని నగరానికి రావాలని విక్టర్‌కు సూర్యప్రకాష్ సూచించాడు. ఇందులో భాగంగా 100 గ్రాముల కొకైన్‌తో విక్టర్ నగరానికి చేరుకున్నాడు. కొకైన్ విక్రయిస్తుండగా నానక్‌రాం గూడాలో సూర్య ప్రకాష్, విక్టర్‌లను అదుపులోకి తీసుకున్నాం. సూర్య ప్రకాష్‌ను



విచారించగా శ్రీనివాస్ రెడ్డి చింతా రాకేష్‌ల పాత్ర బయటపడింది. వినియోగదారుల లిస్ట్ ఉంది.. వారిని గుర్తించి నోటీస్ ఇస్తామన్నారు. గాబ్రియల్ నైజీరియాకు వెళ్లిపోవడంతో విక్టర్ మాత్రమే పట్టుబడ్డాడు. చాలాకాలంగా ఈ గ్యాంగ్ డ్రగ్స్ విక్రయిస్తోంది. వాట్సాప్ ద్వారా డ్రగ్స్ క్రయవిక్రయాలను కొనసాగించారు. వాట్సాప్ చాట్ కూడా సంపాదించామని సిపి తెలిపారు. విక్టర్ దగ్గర డ్రగ్స్ క్యాప్సూల్స్ దొరికాయి. వాస్తవానికి ఈ క్యాప్సూల్స్‌ను కడుపులో పెట్టుకొని అక్రమంగా తరలిస్తూ ఉంటారు. నిందితుల వద్ద సేకరించిన సమాచారం ప్రకారం డ్రగ్స్ వినియోగదారులు బిజినెస్ మాన్స్ కూడా ఉన్నారు. నిడిదలు పార్టీలకు కూడా ఒక అయిన సరఫరా చేసినట్టు తేలింది. నిందితులను విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో బస్సు ప్రమాదం

### ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు

### క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

నాగర్‌కర్నూల్,మే6,(ప్రజా మంటలు) : శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్డులో టూరిస్ట్ బస్సు ప్రమాదానికి గురయింది. ఈ ప్రమాదంలో అనేక మందికి తీవ్రగాయాలు కాగా.. పదిమందికి కాళ్లు,చేతులు విరిగినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు..దీంతో గాయపడిన వారిని వెంటనే పోలీసులు సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొత్తగూడెం నుంచి శ్రీశైలం బస్సు వెళు తుండగా శ్రీశైలం – దోర్నాల నల్లమల ఘాట్ రోడ్లోని చిన్నారుట్ల సమీపంలోని దయ్యాల టర్నింగ్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది కాగా ప్రమాద సమయంలో బస్సులో ఇరవై మంది ప్రయాణికులు ఉన్నారని తెలిసింది. ఘాట్‌రోడ్డులో ప్రమాదం జరగడంతో సహాయక చర్యలు ఆలస్యమవుతున్నాయి. పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. అందుకున్న108 సిబ్బంది గాయపడిన వారిని శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శ్రీశైలం ఘాట్ రోడ్డులోని సుమారు 17 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఘాట్ రోడ్డులో వాహనాలు నిలిచిపోయాయి. శ్రీశైలం పోలీసులు ట్రాఫిక్ జామ్ క్లియర్ చేస్తున్నారు. బస్సు డ్రైవర్ మలుపులను అంచనా వేయకుండా అతి వేగంగా రావడమే బస్సు ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.. . ప్రమాదం జరిగిన ప్రదేశంలో గతంలోను చాలాసార్లు ప్రమాదాలు జరిగినా.. అధికారులు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోవడంలేదని భక్తులు మండిపడుతున్నారు. బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశం రెండు అడుగుల దూరంలో భారీ... సుమారు 100 అడుగుల లోయ ఉంది.. అందులో పడి ఉండి ఉంటే.. బస్సులోని ప్రయాణికులు ఎవ్వరూ బతికేవారు కాదని.. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.. అయితే, డివైడర్ ను ఢీ కొట్టి సేఫ్టీ వాల్ ను తగిలి బస్సు బోల్తా పడి ఆగడంతో పెను ప్రమాదం తప్పిందని చెప్పాలి. ఇక, ప్రమాదం జరిగిన విషయం తెలిసి హుటాహుటిన దేవస్థానం ఏఈవో ఫణిదారు ప్రసాద్, శ్రీశైలం సీఐ, ఎస్ఐ సిబ్బందితో అంబులెన్సులు వేసుకొచ్చి క్షతగాత్రులను శ్రీశైలం దేవస్థానం ఆసుపత్రికి.. మరికొందరిని సుండిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# బిల్లు కోసం సర్పంచ్‌ల ఆందోళన

### జగిత్యాల మండల సమావేశంలో పెట్రో డబ్బాలతో నిరసన

జగిత్యాల,మే6,(ప్రజా మంటలు) : తెలంగాణలో సర్పంచుల పరిస్థితి దారుణంగా తయారైంది. అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయడం లేదు. దీంతో సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి నెలకొంది. బిల్లులు చెల్లించాలంటూ సర్పంచులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా...స్పందించడం లేదు. కొందరైతే అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా.. పట్టించుకోవడం లేదు. తాజాగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయాలంటూ జగిత్యాల జిల్లాలో సర్పంచులు పెట్రోల్ డబ్బాలతో నిరసన తెలిపారు. జ గిత్యాల మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో బిల్లు రావడం లేదని సర్పంచులు పెట్రోల్ డబ్బాలతో నిరసన తెలిపారు. లక్షలు పెట్టి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు రాక అప్పుల పాలు అయ్యామని సర్పంచుల ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా అధికారులు డైవర్ట్ చేశారని మండిపడ్డారు. సర్పంచులకు స్వేచ్ఛ,పవర్ లేదా? అని ప్రశ్నించారు. ఒక్కో సర్పంచ్ కి 30 నుంచి 40 లక్షల బిల్లులు రావాలని..నాలుగు నెలల నుంచి సపాయివాళ్లు పనులు చేస్తున్నారని.. బిల్లులు ఇవ్వకపోతే వాళ్లకు జీతాలు ఎలా ఇవ్వాలని నిలదీశారు. రెంట్ బిల్లులు ఎట్లా కట్టాలని ప్రశ్నించారు.

# తిరుమలలో కుండపోత వర్షం

### తీవ్ర ఇబ్బందులు పడ్డ భక్తులు

### బంగాళాఖతంలో వాయుగుండం హెచ్చరిక

తిరుమల,మే6,(ప్రజా మంటలు) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు పడుతున్నాయి. శనివారం పుణ్యక్షేత్రం తిరుమలలో భారీ వర్షం కురిసింది. కుండపోత వర్షానికి శ్రీవారి ఆలయం ఎదుట వరద నీరు చేరి తటాకాన్ని



తలపించింది. భారీ వర్షాం కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులతో కూడిన భారీ వాన రావడంతో భక్తులు షెడ్ల వైపు పరుగులు తీశారు. అకస్మాత్తుగా వర్షం పడడంతో భక్తులు ఒక్కసారిగా తడిసి ముద్దయ్యారు. పిడుగులు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని భక్తులు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని టీటీడీ అధికారులు సూచించారు. దాదాపు మూడు గంటలపాటు ఎడతెరిపిలేకుండా వర్షం కురిసింది. ఇదిలావుంటే ఆగ్నేయ బంగాళాఖాతంలో తుఫాను ఏర్పడుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనంగా మారనుందని, ఆదివారం సాయంత్రంలోగా వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేడు, రేపు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు పడుతుండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్‌లో గానీ, వ్యవసాయ క్షేత్రంలో గానీ పంటలు దెబ్బతినకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు.

## తాగుడు తక్కువైందనే

# రేట్లు తగ్గించారు



### ఆదాయం పెంచుకునే ఎత్తుగడ అన్న జీవన్ రెడ్డి

జగిత్యాల,మే6,(ప్రజా మంటలు) : రాష్ట్రంలో తాగుడు తక్కువైందని మందు రేట్లు తగ్గించారనిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.. సీఎం కేసీఆర్ పై విమర్శలు చేశారు. మరింతగా అమమకాలు పెంచుకోవడానికే ఈ ప్రయత్నమని అన్నారు. ప్రజలు ఏమైనా సరే ఆదాయమే కెసిఆర్ లక్ష్యమని మండిపడ్డారు. జగిత్యాల జిల్లాలోని ఇథానాల్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న పాశిగామ గ్రామస్తులకు శనివారం ఆయన సంఘీభావం తెలపడానికి వెళ్లారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి కేసీఆర్ సర్కారుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మందు రేట్లు తగ్గించిండు కేసీఆర్.. ఆయనకు మందుబాబులపై ఇంత ప్రేమ పుట్టినందుకు ఆశ్చర్యపోయానని జీవన్ రెడ్డి తెలిపారు. అయితే ఇక్కడే కేసీఆర్ తెలివిని గ్రహించాలె.. కేవలం మందు రేట్లు తగ్గించిండు..కానీ బీర్ల రేట్లు మాత్రం తగ్గించలేదన్నారు జీవన్ రెడ్డి. ఎందుకంటే ఎండాకాలం చల్లటి బీర్లు ఎక్కువ తాగుతారని.. అందుకే వాటి రేట్లు తగ్గించలేదు.. మరి బీర్ల రేట్లు చలికాలం తగ్గిస్తాడు కావచ్చని తెలిపారు. మందుపైన తగ్గించునోడు మరి బీర్ల మీద తగ్గించడా అని ప్రశ్నించారు. కేసీఆర్ తెలివి ఎంత ఉపయోగపడుతుందో చూడండి అంటూ జీవన్ రెడ్డి చమత్కరించారు. మందుపై రేట్లు దగ్గించాడు.. కానీ ప్రజలకు కావలసిన నిత్యావసరాలు పప్పు, ఉప్పు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించరా అని జీవన్ రెడ్డి నిలదీశారు. వీటి జోలికి వెళితే లాభంలేదని ఆయన గుర్తించాడేమో అని అన్నారు.



జగిత్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రూరల్ మండల సర్వసభ్య సమావేశంలో రసాభాస...తమ గ్రామాల్లో చేసిన పనులకు సర్పంచులకు బిల్లు రావడం లేదని సమావేశంలో పెట్రోల్ బాటిల్‌లతో సర్పంచుల నిరసన.



జగిత్యాల జిల్లా జాతీయ రహదారి తిప్పన్నపేట వద్ద రోడ్డు ప్రమాదం ఒకరి మృతి. తిప్పన్నపేట బస్టాండ్ దగ్గర ఎంహెచ్ 25 ఆర్ 0487 తుఫాన్ వాహనం, అతివేగంగా, అజాగ్రత్తగా ఎదురుగా టీవీఎస్ ఎక్సెల్ కి ఢీకొనగా ఎక్సెల్‌పై వస్తున్న ఓల్లపు ఐలయ్య అక్కడికక్కడే మృతి.



జగిత్యాల ఎంపిడిఓ కార్యాలయంలో రూరల్ మండలం సర్వసభ్య సమావేశంలో మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇన్చార్జ్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలకు నిరసనగా బైఠాయించిన జర్నలిస్టులు. తదుపరి తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటూ జర్నలిస్టులకు క్షమాపణలు తెలియ జేసిన ఇంఛార్జి ఎంపిపి రాజేంద్రప్రసాద్.



జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ అలిశెట్టి వేణు కు కుమారుడు జన్మించగా వారి స్వగృహానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.





జగిత్యాల పట్టణంలో 11 కోట్ల 15లక్షలతో చేపట్టిన జిల్లా మెడికల్ కాలేజీ చుట్టూ నలువైపులా రహదారుల అభివృద్ధిలో భాగంగా చిన్న కెనాల్ నుండి రామాలయం వరకు రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంటఉన్న నాయకులు రామ్మోహన్ రావు, సాగి సత్యం రావు, శ్రీరామ్ బిక్షపతి, శ్రీనివాస్ రావు, డిఈ సత్యనారాయణ

విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా జఫర్ గడ్ మండలంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం అవగాహన కార్యక్రమంలో కళాకారులు గట్టగళ్ల సంజీవ, గడిపే బాలయ్య, కారుపోతుల సోమయ్య, చెందు శ్రీనివాసులు పాల్గొన్నారు.



# గల్ఫ్ మృతుల భార్యలే ఎమ్మెల్యే అభ్యర్థులు

**రాజకీయ శక్తిగా గల్ఫ్ కార్మికులు**

**భారీ నామినేషన్లకు సన్నాహాలు**

**ఈసారి ఎన్నికల్లో గల్ఫ్ దెబ్బ గట్టిగనే**

**32 నియోజకవర్గాల్లో గల్ఫ్ అలజడి**



గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల భార్యలు (గల్ఫ్ విడోస్) వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి గల్ఫ్ శ్రామికుల హక్కుల ఉద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. గల్ఫ్ రిటనీలు, గల్ఫ్ కార్మిక కుటుంబాల సంఖ్య అధికంగా ఉన్న 32 అసెంబ్లీ సెగ్మెంట్లలో 'గల్ఫ్ విడోస్' తో పాటు గల్ఫ్ బాధితుల కూడా భారీగా నామినేషన్లు వేయడానికి సిద్ధం అవుతున్నారు. ఈ ఆలోచన ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు దారితీయనున్నది.

## గల్ఫ్ లో 1,800 మంది చనిపోయారు....

సంవత్సరానికి 200 మంది చొప్పున గత తొమ్మిదేళ్లలో గల్ఫ్ దేశాలలో తెలంగాణ వలస కార్మికులు 1,800 మందికి పైగా చనిపోయారు. హైదరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ లో శవపేటికల రవాణాకు అనుమతి ఇచ్చే రిజిస్టర్ ఇందుకు సాక్ష్యం.

గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తానని మాట తప్పినందుకు కేసీఆర్ పై గల్ఫ్ మృతుల కుటుంబాలు కోపంగా ఉన్నాయి. కరోనా కష్ట కాలంలో హెూటల్ క్వారంటయిన్ పేరిట రూ.8 వేల చొప్పున వసూలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వంపై, అధిక విమాన చార్జీలు వసూలు చేసినందుకు కేంద్ర ప్రభుత్వంపై గల్ఫ్ రిటనీలు గుర్రుగా ఉన్నారు.

## రాజకీయ పోరాటం:

బతుకుదెరువు కోసం గంపెడాశతో గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస జీవుల గోడును బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోవడం లేదు. తమ సమస్యల పరిష్కారం కోసం గల్ఫ్ శ్రామికులు రాజకీయ పోరాట పంథాను ఎంచుకున్నారు. అధికార, విపక్ష పార్టీల చుట్టూ తిరిగి విసిగి వేసారిన గల్ఫ్ వలస జీవులు ఎన్నికలను ఎత్తుగడగా... గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున నామినేషన్లు వేయాలని సమాయత్తం అవుతున్నారు. గల్ఫ్ జేఏసి, గల్ఫ్ వర్కర్స్ పొలిటికల్ ఫోరం, వివిధ కార్మిక, ప్రజా సంఘాలతో, మేధావులతో చర్చలు జరుపుతున్నారు.

గల్ఫ్ దేశాలలో తెలంగాణ కూలీలు 15 లక్షల వరకు ఉంటారని ఒక అంచనా. గత పదేళ్లలో ఎడారి దేశాల నుండి మరో 15 లక్షల మంది వాపస్ వచ్చి గ్రామాలలో సరైన ఉపాధి లేక ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. స్థానిక వనరులతో పరిశ్రమలు ఏర్పాటు, వ్యవసాయ రంగానికి మద్దతు ఇస్తే వలస సమస్యలు కొంతవరకు తీరేవి. వీరందరి కుటుంబ సభ్యులు కలిస్తే ఒక కోటి వరకు గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నది. తెలంగాణలో 32 అసెంబ్లీ నియోజకవర్గాలలో గల్ఫ్ కుటుంబాల ఓట్లు నిర్ణయాత్మకంగా మారనున్నట్లు పలువురు రాజకీయ వ్యూహకర్తలు ఇదివరకే ఆయా పార్టీలకు తేల్చి చెప్పారు.

కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, రూ.500 కోట్ల వార్షిక బడ్జెట్ ఇవ్వనందుకు బీఆర్ఎస్ పై గల్ఫ్ కార్మికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. పెద్ద ఎత్తున నామినేషన్లు వేయడం ఒక ఆలోచన కాగా, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పడం మరో కోణం.

## 32 గల్ఫ్ ప్రాబల్య సెగ్మెంట్లు

అధిక ప్రభావం గల అసెంబ్లీ నియోజకవర్గాలు:
నిర్మల్, ముధోల్, ఖానాపూర్ (ఎస్టీ), వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి (ఎస్సీ), బాల్కొండ, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి (ఎస్సీ), ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్
ఒక మోస్తరు ప్రభావం గల అసెంబ్లీ నియోజకవర్గాలు:
ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్ధిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగి

## గల్ఫ్‌లో ఉన్నా.. ఊరిలో పట్టు

సప్త సముద్రాలు దాటి గల్ఫ్ దేశాలకు వలసపోయిన కార్మికుల ఓటు బ్యాంకు.. తెలంగాణ గల్ఫ్ మైగ్రేషన్ కారిడార్ లో రాజకీయ పార్టీలకు దడ పుట్టిస్తోంది. గెలుపోటములను శాసించే సత్తా ఉన్న గల్ఫ్ కుటుంబాలపై ప్రధాన విపక్ష రాజకీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ దృష్టి సారించాయి. బీఆర్ఎస్ మాత్రం గల్ఫ్ కుటుంబాలను లెక్కలోకి తీసుకోవడం లేదు.

## తిరగబడ్డ ఉద్యమ నినాదం:

తెలంగాణ ఉద్యమ సమయంలో "బొగ్గుబాయి – బొంబాయి – దుబాయి" అనే నినాదం ఒక పవర్ ఫుల్ మిస్సయిల్ లాగా పనిచేసింది. ఇప్పుడు... అదే మిస్సయిల్ తిరగబడింది. కేసీఆర్ గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చనందున బీఆర్ఎస్ పార్టీకి గల్ఫ్ కార్మికుల కుటుంబాలు దూరమయ్యాయి. రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చూపడానికి సిద్ధం అవుతున్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**జీపీఎస్ సమ్మెకు సంపూర్ణ మద్దతు**

**సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా**

**పాలకుర్తి మే 06 (ప్రజామంటలు):** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జీపీఎస్ చేపట్టిన సమ్మె 9 వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతుగా రమేష్ రాజా పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని, అందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర పాలకుల మాదిరిగానే సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందని, నీళ్లు నిధులు నియమకాలకు తూట్లు పొడిచారని అన్నారు. ధనికే రాష్ట్రాన్ని దివాళ తీయించి నాలుగున్నర లక్షల కోట్ల అప్పులోకి నెట్టి వేశారని, అప్పులు చేసి ప్రభుత్వ ఆస్తులు అమ్మి ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీఎస్ సమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రత్యక్ష పోరాటాల్లో కలసి వస్తామని రమేష్ రాజా ప్రకటించారు. కార్యదర్శులను పట్టించుకోని మంత్రి ఎర్రబెల్లి జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల వెతలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పట్టించుకోవడంలేదని సీపీఐ (యంయల్) లిబరేషన్ జనగాం జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ ఆరోపించారు. గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్ర, కేంద్ర స్థాయిలో అవార్డులను తీసుకువచ్చిన కార్యదర్శులను పూర్తిగా విస్మరించారని, తక్షణమే పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి జీడి సోమయ్య, జిపిఎస్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

**ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం : ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** పిల్లలలో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనకే అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అరికెళ్ల దేవయ్య. ఈరోజు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో మత్తు పదార్థాల నిర్మూలన మరియు పిల్లల రక్షణ అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు సిడిపిఓ సూపర్వైజర్స్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం సఖి సెంటర్ చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అరికెళ్ల దేవయ్య, జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలోని పోలీసు యంత్రాంగం మొత్తం కూడా మత్తు పదార్థాలైన గంజాయి మరియు ఇతర వాటిపై రూపుమాపడానికి ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేస్తున్నామని ఒకవేళ ఎవరైనా పిల్లలను టార్గెట్ చేసి వారికి మత్తు పదార్థాలను ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎవరు కూడా మత్తు పదార్థాలకు బానిస కావద్దని పిల్లలందరూ కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పిల్లలు మాదక ద్రవ్యాలు అలవాటు పడకుండా మరియు మాదక ద్రవ్యాలు ఎక్కడైనా





అమ్మడం గాని సరఫరా చేయడం గాని జరిగితే వెంటనే వారిపై తగిన చర్యలను తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా యువత విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్కు మత్తు పానీయాలకు అలవాటు పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మాధకద్రవ్యాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అరికెళ్ల దేవయ్య మాట్లాడుతూ.... ప్రస్తుత ఆధునిక కాలంలో టెక్నాలజీ పెరుగుదలతో పాటు పిల్లలు ఎక్కువ శాతం మత్తుపదార్థాలకు బానిసగా మారుతున్నారని వారి యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అంతేకాకుండా వారి యొక్క హక్కులను మనమే కాలరాస్తున్నామని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు అరికెళ్ల దేవయ్య ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల యొక్క హక్కులను కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని ఎవరైనా పిల్లలకు బలవంతంగా అలవాటు చేసిన లేదా ఎవరైనా దుకాణదారులు అమ్మినా కూడా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు మత్తు పదార్థాలు తీసుకున్నటువంటి పిల్లలని ఎలా గుర్తించాలి వారిని ఏ విధంగా మార్చాలి మత్తు పదార్థాలను ఎలా అరికట్టాలి అనే దానిమీద శిక్షణ ఇవ్వడం జరిగింది. మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీసుకురావాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ నరేష్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మి, ఎస్ బి డిఎస్పి రవీంధ్ర కుమార్,ఎస్ బి, డిసి ఆర్బి ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్ రాజు, శ్రీనివాస్, సి.ఐ. లు, ఎస్.ఐ. లు, సిడిపిఓ సూపర్వైజర్స్, సఖి సిబ్బంది మొదలైనవారు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సంఘర్షణ సభ జయప్రదం చేయండి

**జనగామ మే 6 (ప్రజామంటలు):** మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు శనివారం జనగామ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ సంఘర్షణ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పిసిసి ప్రధాన కార్యదర్శి, నిరుద్యోగ సంఘర్షణ సభ జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఈర్ల కొమరయ్య పాల్గొని మాట్లాడుతూ....రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై నిరసనగా సరూర్ నగర్ గ్రౌండ్ లో మే 8 నాడు నిరుద్యోగ జంగ్ సైరన్ సభ నిర్వహిస్తున్నారని అన్నారు. భారీ బహిరంగ సభకు ముఖ్య అతిధి గా శ్రీమతి ప్రియాంక గాంధీ పాల్గొంటారని అన్నారు. జనగామలో నియోజకవర్గ ముఖ్య నాయకులు ప్రతి గ్రామంలో నుంచి భారీగా యువకులను సమీకరణం చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించలేని విధానం ఉద్యోగాలు ఇవ్వకపోతే నిరుద్యోగులకు భృతి ఇస్తా మంటూ 2018 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చారని,వారు చెప్పిన ప్రకారం నిరుద్యోగభృతి ఈ ప్రభుత్వం బాకీ ఉందని ఇన్ని రోజుల బి ఆర్ ఎస్ పాలనలో ఉద్యోగాలెందుకు భర్తీ చేయలేదని రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వకుళభరణం నర్సయ్య పంతులు జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా కిష్ణ స్వామి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు జఫర్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీద్, జనగామ పట్టణ అధికార ప్రతినిధి వేముల మల్లేష్, వేముల మండల ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సర్వర్ తోటపల్లి రాజిరెడ్డి, సుల్తాన్ గోవింద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సౌద మహే, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు యాసిన్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్ అజామ్, మేకల సమ్మయ్య, గుజ్జుల మధు, బిర్రు నర్సింహులు, పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు, కూరకుల నాగరాజు, మహేశ్వరం శ్రీనివాస్, దేవర సత్య నారాయణ, శ్రీను, ఉల్లెంగుల మధు, చిక్కుడు వెంకటేష్, బోలగం కృష్ణ గౌడ్, కర్రె పరుశరాములు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# "సంజయ్" కేసులో కోర్టు సీరియస్

## వైఎస్సార్ సి.పి. జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** కోరుట్ల ఎమ్మెల్యే తనయుడు సంజయ్ రావు కేసులో అధికారుల గైర్హాజర్ పై న్యాయ సేవాధికార సంస్థ



న్యాయమూర్తి సీరియస్ అయినట్లు వైఎస్సార్టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరుట్ల నియోజక వర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన కల్యాణ లక్ష్మి, షాధిముభారక్ పంపిణీలో కోరుట్ల ఎమ్మెల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్ రావు పాల్గొని పంపిణీ చేయడాన్ని వైఎస్సార్ పార్టీ పక్షాన అభ్యంతరం వ్యక్తం చేశామని సత్యనారాయణ పేర్కొన్నారు. ఇక్కడికె ఆగిపోక స్థానిక ఎమ్మెర్వోలకు, ఆర్డీవో కు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం రాలేదన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 20న కార్యదర్శి, న్యాయసేవాధికార సంస్థలో కేసు నమోదు చేశామని సత్యనారాయణ పేర్కొన్నారు. తదుపరి ముదుపర్యాయాలు కోర్టుకు అధికారులు గైర్హాజరు కావడం తో శనివారం న్యాయమూర్తి ప్రసాద్ సీరియస్ అయినట్లు కలెక్టరుకు నోటీసులు పంపనున్నట్లు వైఎస్సార్టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ పేర్కొన్నారు.

# శ్రీ శ్రీ కళావేదిక విజయవాడ ప్లీనరీ సమావేశాలకు జనగామ జిల్లా కమిటీ

**జనగామ మే 6 (ప్రజామంటలు):** శ్రీ శ్రీ కళావేదిక అధ్వర్యంలో విజయవాడ లో ఏప్రిల్ 07 న జరుగనున్న కళావేదిక కమిటీల ఆత్మీయ సమ్మేళనం (ప్లీనరీ) సమావేశాలకు జనగామ శ్రీ శ్రీ కళావేదిక కమిటీ సభ్యులకు ఆహ్వానం



అందింది. ఈ సమావేశాలకు జిల్లా కమిటీ బయల్దేరి వెళ్ళుతుందని శ్రీ శ్రీ కళా వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ అన్నారు. ప్లీనరీ సమావేశానికి వెళ్తున్న వారిలో అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, కార్యనిర్వహక కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ సదానందం, అంబాల శివనాథ్ గౌడ్ ఉన్నారు. ఈ సమావేశంలో చిలుమోజు సాయికిరణ్, జి. కృష్ణ, కొట్టే శ్రీలత, బుదారపు లావణ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**జనగామ మే 6 (ప్రజామంటలు):** జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం జనగామ పట్టణంలో విస్తృతంగా పర్యటించి జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... పట్టణంలో పట్టణ ప్రకృతి వనాలు, నర్సరీలు తనిఖీ చేసి డిమాండ్ కనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాలు



ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు సేద తీరేందుకు మెయింటినెన్స్ చేయాలన్నారు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలను, వైకుంఠ ధామాలు రోడ్ల పరిశుభ్రత, పరిరక్షణ కోసం ప్రత్యేకంగా సిబ్బంది పని చేయాలని అన్నారు, నిర్మాణంలో ఉన్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్లు, సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం జనగామ తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర పరిధిలోని ల్యాండ్ పులింగ్ అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు కార్యాలయంలో రికార్డు గదిని పరిశీలించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ జె. రజిత, జనగామ తాసిల్దార్ రవీందర్, డిఇ చంద్రమౌళి, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల మే 06 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ, అర్బన్ మండలానికి చెందిన 50 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 50 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్



గోలి శ్రీనివాస్, జెడ్పీటీసీ మహేష్, రైతు బంధు మండల కన్వీనర్ శంకర్, జిల్లా కౌన్సిలర్ ఫోరం పంబాల రామ్ కుమార్, కౌన్సిలర్ ఫోరం రాష్ట్ర ఉప అధ్యక్షులు బొడ్ల జగదీష్, సర్పంచుల ఫోరం చెరకు జాన్, పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, అర్బన్ యూత్ అధ్యక్షులు శేఖర్, విద్యార్థి విభాగం అధ్యక్షులు యం.ఏ. అరిఫ్, డిటి రాజేందర్ రావు, ఆర్ఐ ఖాజిమ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, కో ఆప్షన్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# 'కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్' ఆవిర్భావం

## కన్వీనర్‌గా చెన్న విశ్వనాథం, కో-కన్వీనర్‌గా పేట భాస్కర్

**కోరుట్ల మే 06 (ప్రజామంటలు):** కోరుట్లలో గతకొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న పలు ప్రజా సమస్యలు, అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఉద్యమించేందుకు శనివారం పట్టణంలోని సి. ప్రభాకర్ భవన్లో చెన్న విశ్వనాథం అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో 12 అంశాలపై పలువురు పట్టణ ప్రముఖులతో కలిసి చర్చించారు.

వందల ఎకరాల ప్రభుత్వ భూములు కలిగిన పట్టణంలో ఇండ్లు స్థలాలు కావాలని ఉద్యమిస్తున్న నిరుపేదలను విస్మరించి బలిసిన వారికి అప్పనంగా ఎకరాల కొద్ది భూములు ఇవ్వడం మరియు గడి బురుజులు గ్రామకంఠ స్థలంలో యెదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వాటిని అరికడ్డడంలో పాలకులు విఫలమయ్యారని అర్హులైన వారికి నివాస స్థలాలు ఇవ్వాలని మరియు మేట్ పల్లికి చెందిన విలేకరులకు కోరుట్లలో ఇండ్లు కట్టించి ఇవ్వడం సరైంది కాదని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వ్యతిరేకించారు. కోరట్ల రెవిన్యూ డివిజన్లో అన్ని ప్రభుత్వ సంస్థల డివిజన్ స్థాయి అధికారులు ఉండాలని, తహశీల్దార్ కార్యాలయం క్యాంపులోకి తీసుకరావాలని, బాబు జగ్జీవన్ రామ్ పార్క్ నిర్మాణం పూర్తి చేయకుండా దానిలో క్రీడా ప్రాంగణం బోర్డు పెట్టడాన్ని వ్యతిరేకించారు. దాదాపు లక్ష మంది జనాభా కలిగిన పట్టణంలో పార్క్ లేకపోవడం బాధకరమని త్వరితగతిన జగ్జీవన్ పార్క్ పూర్తి చేయాలన్నారు. ఇసుక మాఫియాను అరికట్టాలని వాగును రక్షించాలని, పాత గుంలాపూర్, ఎకీన్ పూర్ రోడ్లను



పునద్దరణ చేయాలని, మద్దెల చెరువులో బోట్లు ఏర్పాటు చేయాలని, పట్టణంలో ఫైర్ స్టేషన్ వుండాలని, రైల్వేస్టేషన్ అభివృద్ధికై ఉద్యమించాలని తీర్మానించారు.

అనంతరం కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ ను ఏర్పాటు చేశారు. ఫోరమ్ కన్వీనర్ గా చెన్న విశ్వనాథం, కో-కన్వీనర్ గా పేట భాస్కర్ లను ఎన్నుకున్నారు. మరో 21 మందిని కమిటీ సభ్యులు గా ఎం డి రఫీయోద్దిన్,రాసకొండ పెద్ద దేవన్న,ఎగ్యారపు మురళి,గొనే శంకర్,సుతారి రాములు, చిలువేరి లక్ష్మీ రాజం, సలీమ్ పారుఖీ, కటుకం గణేష్, పెడిమల్ల రాజు, తీగల నర్సారెడ్డి, అలీ నహబ్, జాగిలం భూమన్న, మిట్టపల్లి వెంకటరమణ, షాహిద్ మహ్మద్ షేక్, శనిగారపు రాజేష్, నాంతాబాద్ రాకేష్, సాంబార్ మహేష్, ఎం.డి. అజీజ్, రఫీ, రామిల్ల రాంబాబు, ముఖ్రమ్ లను ఎన్నుకున్నారు. రెండవ సమావేశంలో పూర్తి స్థాయిలో కమిటీ వేయనున్నట్లు నూతన కమిటీ నాయకులు తెలిపారు.



# గాంధీ ఆసుపత్రిలో 9 మంది కాంట్రాక్ట్ సిబ్బంది రెగ్యులరైజ్

## ఉత్తర్వుల పత్రాలను అందచేసిన మంత్రి హరీష్‌రావు

**సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):** గాంధీ హాస్పిటల్ లోని పలు డిపార్ట్ మెంట్ లల్లో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్న నలుగురు ఫార్మాసిస్ట్‌లతో కలిపి మొత్తం 9 మందిని రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరణ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా వీరు ఉత్తర్వుల పత్రాలను అందుకున్నారు. కొత్త సెక్రటేరియట్ ప్రారంభం సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లోని 40 విభాగాలలో పనిచేస్తున్న 5544 మంది కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తూ ఫైలుపై సీఎం కేసీఆర్ సంతకం చేసిన సంగతి తెలిసిందే, ఈ మేరకు గాంధీ హాస్పిటల్ లో కాంట్రాక్టు పద్ధతిన ఫార్మాసిస్ట్ గ్రేడ్ -2లుగా పనిచేస్తున్న అనురాధ, అంబుజా, స్వప్న, నవీన్, ల్యాబ్ టెక్నీషియన్లు శోభారాణి, మహ్మద్ ఖాజా, ప్రకాశ్ నాయుడు, సుమలత, ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్‌రెడ్డిలను ఇకపై రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించబడతారు. గత 22 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న తమకు ఇప్పటికి రెగ్యులరైజ్ కావడం సీఎం కేసీఆర్ చేసిన మేలు అని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, డీఎంఈ రమేష్‌రెడ్డి, గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, ఆర్ఎంఓ-1 జయకృష్ణ లతోపాటు ఉన్నతాధికారులకు వారు కృతజ్ఞతలు చెప్పారు.

# మెట్‌పల్లి ఐ.ఎం.ఏ. సేవలు అభినందనీయం

**మెట్‌పల్లి మే 06 (ప్రజామంటలు):** జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. శ్రీధర్. మెట్ పల్లి ఐ.ఏం.ఏ. సేవలు అభినందనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శ్రీధర్ అన్నారు. నిక్షయ మిత్ర కార్యక్రమంలో భాగంగా ఐ ఎం ఏ సహకారంతో 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.... క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల పోషణ భత్యం రూపాయలు 500 తో పాటు అదనంగా దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని అన్నారు. ఐఎంఏ ఆధ్వర్యంలో పోషణ కిట్లను పంపిణీ చేయడం అభినందనీయమని ఈ కార్యక్రమానికి సహకరించిన ఐఎంఏ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం ఐఎంఏ అధ్యక్షులు జే. గంగ సాగర్ మాట్లాడుతూ.... ప్రతి నెల ఆధ్వర్యంలో 30,000 వేళారూపాయలతో కూడిన పోషకాహార కిట్లను 30 మందికి అందిస్తున్నామని తెలిపారు. ఐఎంఏ ద్వారా ఉచిత వైద్య శిబిరాలతో పాటు పలు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్



పి. శ్రీధర్ , జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ శ్రీనివాస్, ప్రెసిడెంట్ డాక్టర్ జే. గంగ సాగర్, ఆనంద్ బాబు, విద్యాసాగర్, జాకబ్ కిరణ్, వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, వనేంద్ర, నిర్మల్ రెడ్డి,, రమేష్ రెడ్డి, సాగర్ పటేల్, జిల్లా టీబి కోఆర్డినేటర్ కట్ట హరీష్, సూపర్ వైజర్ శంకర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఆంజనేయులు, ఆశాలు, తదితరు లున్నారు.





# ముగిసిన బ్రహ్మోత్సవాలు



## ఘనంగా పుష్పయాగము

**జగిత్యాల మే6(ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయంలో పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్న ఉత్సవాలు గోవింద నామస్మరణతో శనివారం బ్రహ్మో త్సవాలు ముగిశాయి. శనివారం ఉదయం నిత్యహోమం, నవగ్రహహోమం, పూర్ణాహుతి, విమానోపరి కుంభాబి. షేకం, సాయంత్రం రంగవల్లి, అలంకారం, ద్వాదశ ద్వార పూజ, సప్తావర్ణ ప్రదక్షిణం, పుష్పయాగం,ఏకాంతసేవా, ఆచార్య ఋత్విక్ సన్మానం నిర్వహించారు. అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు వేద మంత్రోచ్చారనల మధ్య ఘనంగా ముగిశాయని ప్రముఖ జ్యోతిశ్య, వాస్తు పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక అన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేసిన అర్చకులు, భక్తులకు, మహిళలకు, దాతలకు, సేవకులకు ఆశిస్సులు అందజేశారు.





# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన బీ.సీ. నేతలు

**సారంగాపూర్ మే 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చింతల గంగాధర్ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకు కావాలని రాష్ట్ర ప్రజలంతా ఏకమై కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేళ్లయిన నియమకాల కోసం ఇంకా కొట్లాడటమే సరిపోతుందని అన్నారు, 2018 నోటిఫికేషన్ ద్వారా నెగటివ్ మార్కుల పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగాలు పొందిన వీళ్లకు మూడేళ్ల ప్రోబేషనరీ నడుస్తుండగా జీవో 26ను ఆమోదించి అదనంగా మరొక సంవత్సరం ప్రొబేషనరీ పీరియడ్ ను పెంచారు. కానీ రెగ్యులర్ చేయలేదు. కావున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి గడుస్తున్న ఐదేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ను సర్వీసులో కలపాలని వారి న్యాయబద్ధమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో 'సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం'

**ఎల్కతుర్తి మే 06 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల యందు విద్యార్థుల సమ్మర్ క్యాంపు



ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంత ఉత్సాహంగా పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మేకల స్వప్న, ఆర్‌సిఓ, సిఐ, ఎస్ఐ పరమేష్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు కడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పైనుండి కింద పడిన గీత కార్మికుడు



**ఎల్కతుర్తి మే 06 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన బండి సమ్మయ్య నే గీతా కార్మికుడు తాటి చెట్టు పైనుండి పడి నా గీత కార్మికునికి తీవ్ర గాయాలు. సంఘటన మండలంలోని సూరారం గ్రామంలో శనివారం రాత్రి 7:10 నిమిషాలకు చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు, గీత కార్మికుడు బండి సమ్మయ్య 47 సంవత్సరాలు చిరు వర్షాలు పడుతుండడంతో, తాడిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. ఒక కాలు విరిగినట్లు గీత కార్మికులు తెలిపారు. అతనిని 108 వాహనం ద్వారా వరంగల్ ఎమ్జీవో ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కోహెన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య, ఆరోగ్య శిభిరం

## 402 మందికి వైద్య పరీక్షలు, మందులు

**సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):** ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలోని మాణికేశ్వరీ నగర్ సెవన్ టెంపుల్స్ సమీపంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ లో శనివారం కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) సహకారంతో జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులు ఉచిత మెగా



వైద్య, ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన గైనకాలజీ, జనరల్ మెడిసన్, ఆర్ధోపెడిక్, డార్మటాలజీ, పీడియాట్రిక్స్ వైద్య నిపుణులు 402 మంది పేషంట్లకు ఆర్.బీ.ఎస్, హెచ్.జీ, బీపీ, ఫిజియోథెరపీ, ఈసీజీ, తదితర వైద్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన మందులను అందచేశారు.

తమకు ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులను కూడ అందచేసిన కోహెన్స్, జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ క్యాంపులో డాక్టర్లు, జనహిత సేవాట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# శాటిలైట్.. నో డిమాండ్..!



ఏదైనా మూవీ థియేటర్స్ కి వచ్చింది అంటే ఆ సినిమాని పోటీపడి మరీ శాటిలైట్ హక్కులను ఏదో ఒక సంస్థ దక్కించుకునేవి. శాటిలైట్ హక్కులను దక్కించుకున్న సంస్థ వారి ఛానెల్ లో మాత్రమే ఆ సినిమా వచ్చేది. కానీ ఎప్పుడైతే ఓటీటీలు రావడం మొదలుపెట్టాయో సీన్ మొత్తం రివర్స్ అయిపోయింది. సినిమా థియేటర్స్ కి రాకముందే ఓటీటీ రైట్స్ ని దక్కించుకోవడానికి పోటీ పడుతున్నారు. కానీ శాటిలైట్ హక్కులకు వచ్చే సరికి పెద్దగా ఎవరూ పట్టించుకోవడం లేదు.

అలా అని అన్ని సినిమాల పరిస్థితి అలానే ఉందా అంటే కాదు. పెద్ద సినిమాలకు వెంటనే శాటిలైట్ రైట్స్ ని ఎవరూ ఒకరు దక్కించుకుంటున్నారు. కానీ కొన్ని చిన్న సినిమాల పరిస్థితే ఎటూ కాకుండా పోతోంది. ఇప్పటి వరకు చాలా సినిమాలు శాటిలైట్ డీల్స్ కుదరక ఆగిపోయాయి.

రానా నటించిన విరాటపర్వం గతేడాది థియేటర్లలో విడుదలయింది. కానీ ఇప్పటికీ ఈ సినిమా శాటిలైట్ హక్కులను ఏ ఛానెల్ తీసుకోలేదు.ఇక ఇటీవల విడుదలైనా శాకుంతలం దసరా రామబాణం సినిమాలను కూడా ఏ ఛానెల్ కొనలేదు. విచిత్రం ఏమిటంటే ఈ సినిమాల ఓటిటి హక్కులు మాత్రం భారీ మొత్తానికి వెళ్లాయి. సరే విరాటపర్వం రామబాణం శాకుంతలం సినిమాలంటే బాక్సాఫీసు దగ్గర బోల్తా పడ్డాయి కాబట్టిశాటిలైట్ డీల్స్ కుదరలేదు అనుకోవచ్చు. కానీ ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ అయిన దసరాకి కూడా శాటిలైట్ డీల్స్ కుదరకపోవడం గమనార్హం. హిట్ సినిమాకి కూడా డిమాండ్ లేకపోవడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఈ విషయంలో హీరో నానికి పెద్ద లాస్ వచ్చినట్లు టాక్ వినపడుతోంది. నాని తన పారితోషకంలో శాటిలైట్ హక్కుల్ని ఉంచుకున్నాడట. ఇప్పుడు ఈ డీల్ కుదరకపోతే నానికి చాలా మొత్తంలో నష్టం కలిగినట్లే. ఇలా జరగడానికి కూడా కారణం ఉంది. ఒకప్పుడు థియేటర్లలో సినిమాలు చూడనివారు ఆ సినిమా టీవీలో ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసేశారు. థియేటర్ లో చూసిన వారు కూడా.. మరోసారి చూడాలంటే టీవీలో వచ్చే వరకు ఆగాల్సిందే. కానీ ఇప్పుడు అలా కాదు సినిమా విడుదలైన నాలుగు వారాలకే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. ప్రతి ఒక్కరికీ ఓటీటీ ఎకౌంట్స్ ఉండంతో ఎప్పుడు కావాలో అప్పుడు చూసేస్తున్నారు. టీవీలో అయితే వారు టెలికాస్ట్ చేసినప్పుడు చూడాలి. కానీ ఓటీటీలో మనకు నచ్చినప్పుడు చూడొచ్చు. దీంతో టీవీకి డిమాండ్ తగ్గింది. ఈ క్రమంలోనే శాటిలైట్ హక్కులను కొనడానికి పెద్దగా ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. మరి తర్వాత వచ్చే సినిమాల పరిస్థితి ఏంటో చూడాలి.

# వివాదాల నడుమ ద కేరళ స్టోరీ

ఎన్నో వివాదాల నడుమ 'ది కేరళ స్టోరీ' శుక్రవారం ప్రేక్షకుల ముందుకి వచ్చింది. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో సినిమాని నిలిపివేయాలని నిరసనలు జరుగుతున్న నేపద్యంలో.. థియేటర్ దగ్గర భారీ బందోబస్త్ మధ్య సినిమాని ప్రదర్శించారు.



అధికార, ప్రతిపక్ష నేతలు థియేటర్ ముందు నిరసనలు చేపట్టారు. సినిమాలో కూడా చాలా వివాదాస్పద సన్నివేశాలు ఉన్నాయని వారు ఆరోపిస్తు న్నారు. ఇక మొత్తంగా ఈ సినిమాలో కేరళని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న రాష్ట్రంగా చూపించారని నాయకులు విమర్శిస్తున్నారు. తక్షణమే ఈ సినిమా ప్రధర్శనని నిలిపి వేయాలని డిమాండ్ చేస్తు న్నారు. ఇక తమిళనాడులో ఈ సినిమా విడుదల నేపధ్యంలో స్టేట్ ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఇందులో బాగంగానే తమిళనాడులో కూడా ఈ సినిమాపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఇచ్చిన ఇంటర్వ్యూని తప్పుగా చూపించారని, దీంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. వెంటనే సినిమా ప్రధర్శన నిలిపి వేయాలని.. లేనడంటే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరిస్తు న్నారు. ఇక ఈ సినిమా నిషేదించాలని హైకోర్టుకి వెళ్ళిన సంగతి తెలిసిందే.

# చిరంజీవి సినిమాలో ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

టాలీవుడ్ లేటెస్ట్ బ్యూటీ సెన్సేషన్ శ్రీలీల మెగా ఛాన్స్ కొట్టేసింది. చిరు నెక్ట్స్ మూవీ కోసం ఈ బ్యూటీని ఫిక్స్ చేశారట మేకర్స్. భోళా శంకర్ షూటింగ్ కంప్లీట్ అవగానే ఈ క్రేజీ ప్రాజెక్ట్ మొదలుకానుంది. ఈ సినిమాలో శ్రీలీల పాత్ర కూడా చాలా ఇంట్రెస్టింగ్ ఉండనుందని సమాచం. ఇంతకీ అసలు విషయం ఏంటంటే.. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం భోళా శంకర్ సినిమా షూటింగ్ లో ఫుల్ బిజీగా ఉన్నాడు. తమిళ హిట్ మూవీ వేదాలంకి రీమేక్‌గా రానున్న ఈ మూవీని మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్నాడు. ఈ మధ్యే ఈ మూవీ కొత్త షెడ్యూల్ కోలకతాలో స్టార్ట్ అయ్యింది. ఆ షూటింగ్‌కి సంబంధించిన ఫోటోస్ ని చిత్ర యూనిట్సోషల్ మీడియా వేధికాగా పంచుకుంది. మెగాస్టార్ టాక్సీ డ్రైవరుగా కనిపిస్తున్న ఈ ఫోటోస్ తెగ వైరల్ అవు తున్నాయి. ఈ సినిమా తరువాత.. చిరు సోగ్గాడే చిన్నినాయన ఫేమ్ కళ్యాణ్ కృష్ణతో ఓ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టుకి సంబంధించిన కథా చర్చలు కూడా ఇప్పటికే మొదలయ్యాయని సమాచారం. ఇక ఈ సినిమాలో మెగాస్టార్ తో పాటు మరో యంగ్ హీరో కూడా నటించనున్నాడట. ఆ యంగ్ హీరో మరెవరో కాదు టాలెంటెడ్ హీరో సిద్దు జొన్నళగడ్డ. సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్ తో రానున్న ఈ మూవీలో సిద్దుకి పెయిర్‌గా శ్రీలీలని తీసుకొనున్నారట. మరి మెగాస్టార్‌కి జోడీగా ఎవరు నటించ నున్నారు అనేదానిపై ఇంకా క్లారిటీ రాలేదు.




# రామబాణం..పాతచింతకాయ పచ్చడి

మ్యాచో హీరో గోపీచంద్, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీవాస్ దర్శకత్వంలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ సినిమా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రామబాణం కథ గురించి చెప్పాలంటే.. విలువలు, నియమాలు పద్దతులతో బ్రతికే ఒక అందమైన ఉమ్మడి కుటుంబం. ఆ కుటుంబాన్ని విలన్ డిస్టబ్ చేస్తాడు. అప్పుడు హీరో ఏం చేస్తాడు? విలన్స్‌ని ఎలా ఆట కట్టిస్తాడు అనేది మిగతా కథ. నిజానికి ఇది పాతచింతకాయ పచ్చడి కథే. గత కొన్నేళ్లుగా చాలా మంది దర్శకులు వాడేసిన మాస్ కమర్షియల్ స్జబెక్టు. ఇప్పుడు శ్రీవాస్ కూడా ఇదే కథతో ఆడియెన్సుని మెప్పించే ప్రయత్నం చేశారు. నిజానికి శ్రీవాస్, గోపిచంద్ కాంబోపై మంచి అంచనాలే ఉన్నాయి. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన లక్ష్యం, లౌక్యం మంచి సక్సెస్ అయ్యాయి. అందుకే రామబాణం పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఒక సారి వర్క్ అవుట్ అయిన ఫార్ములా, కథ, కథనాలని మళ్ళీ రిపీట్ చేస్తే ఇలాగే ఉంటుంది. దర్శకుడు శ్రీవాస్ రెండు దశాబ్దాల క్రితం హిట్ స్జబెక్టునే మళ్ళీ రిపీట్ చేశాడు. రామబాణం అలాంటి సినిమానే అని ప్రేక్షకుల అభిప్రాయపడుతున్నారు. కాకపోతే కొన్ని కామెడీ సీన్స్ అక్కడక్కడా పర్లేదు అనిపించిందట. ఇక హీరోయిన్ తో కెమిస్ట్రీ కూడా అంతంత మాత్రమేనని, గోపీచంద్ యాక్షన్ ఎపిసోడ్స్, మాస్ వన్ లైనర్స్ పరవాలేదనిపించాయని, కొత్తదనం ఆశించే ప్రేక్షకులకు నిరాశ తప్పదం టున్నారు. దర్శకుడు శ్రీవాస్ మరోసారి ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయారన్నది ఆడియన్స్ అభిప్రాయంగా ఉంది. జగపతిబాబు, కుష్బూ, నాజర్, అలీ, వెన్నెల కిషోర్, సచిన్ ఖేడేకర్, సప్తగిరి వంటి భారీ స్టార్ క్యాస్ట్ ఈ చిత్రంలో ఉన్నా..వారిని పూర్తి స్థాయిలో దర్శకుడు వాడుకోలేదంటు న్నారు. మొత్తంగా రామబాణం గురితప్పింది మాట వినిపిస్తోంది. సినిమా చూసిన వారు ట్విట్టర్ వేదికగా తమ అభిప్రాయాలను షేర్ చేస్తున్నారు. ప్రస్తుతానికైతే 'రామబాణం' సినిమాకు మిక్స్‌డ్ టాకే వినబడుతోంది. రొటీన్‌గా ఉందంటూ ఎక్కువ శాతం నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. 'పాతకాలం సినిమాలా ఉంది. కొత్తగా చెప్పిందేం లేదు. గోపీచంద్ ఒక్కడే ఈ సినిమాకు ప్లస్. అవుట్‌డేటెడ్ స్టోరీ, పూర్ స్క్రీన్‌ప్లే, సాగదీత సీన్లు, ఫస్టాఫ్ మరీ వీక్, డైరెక్షన్ వంటివి ఈ సినిమాకు ప్రధాన మైనస్‌లుగా చెబుతూ ఓ నెటిజన్ ఈ సినిమాకు 2 రేటింగ్ ఇచ్చారు. ఫ్యామిలీతో కలిసి చూడదగిన చిత్రం 'రామబాణం'. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. చాలా బాగుంది అంటూ ఓ నెటిజన్ ఫ్యామిలీ ఎమోజీని పోస్ట్ చేస్తున్నారు.




# టక్కర్‌తో మళ్లీ వస్తోన్న సిద్దార్థ్

ఈ మధ్య కాలంలో హీరోలు ఉన్న సినిమాలలో హీరోయిన్లపై సోలో సాంగ్స్ అస్సలు ఉండటం లేదు. స్టార్ హీరోల సినిమాలలో అయితే అసలు ఊహిండమే కష్టం. అలాంటిది ఇప్పుడు హీరో ఉన్న సినిమాలో హీరోయిన్‌పై సోలో సాంగ్‌ని చిత్రీకరించారు. 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'బొమ్మరిల్లు' వంటి సినిమాల తో తెలుగు ప్రేక్షకులకు అభిమానాన్ని చూరగొన్న సిద్దార్థ్ ఇప్పుడు 'టక్కర్' తో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ప్యాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సిద్దార్థ్ సరసన దివ్యాంశ కౌశిక్ కథానాయికగా నటిస్తోంది. 2023, మే 26న తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా 'కయ్యాలే' అనే సాంగ్ ఫుల్ వీడియోని మేకర్స్ విడుదల చేశారు. ఈ సాంగ్ కేవలం హీరోయిన్‌పైనే చిత్రీకరించారు. సిక్కింలోని బుద్ధ పార్క్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించిన ఈ పాటలోని ప్రతి ఫ్రేమ్ ఎంతో అందంగా ఉంది. వాంచినాథన్ మురుగేశన్ తన కెమెరాతో బంధించిన ప్రకృతి అందాలు కట్టిపడేసేలా ఉన్నాయి. నివాస్ కె ప్రసన్న అందించిన మ్యూజిక్ ఎంతో ఎనర్జిటిక్ గా ఉంది. ఇక దివ్యాంశ కౌశిక్ తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో పాటకు మరింత ఎనర్జీ తీసుకొచ్చారు. కథానాయిక స్వభావాన్ని, సమాజం పట్ల ఆమెకున్న అభిప్రాయాన్ని తెలిపేలా ఈ పాట సాగింది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ క్యాచీగానూ, అర్థవంతం గానూ ఉన్నాయి. నిరంజనా రామన్ ఈ పాటను ఆలపించారు. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీశ్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు. హీరో సిద్దార్థ్ కూడా ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.



# మరోమారు మెప్పించిన నరేశ్

అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కిన ఉగ్రం మూవీ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఓవర్సీస్ ప్రీమియర్స్, మార్నింగ్ షోస్ చూసిన ప్రేక్షకుల తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా తెలియజేస్తున్నారు. అల్లరోడు తన ఉగ్రరూపం చూపించినట్లుగా తెలుస్తోంది. కేరీర్ లో ఇప్పటివరకు కామెడీ పాత్రల్లో ప్రేక్షకులను అలరించిన అల్లరి నరేష్.. గమ్యం, మహర్షి, నాంది, మారేడుమిల్లి సినిమాలతో తనలోని అసలైన నటుడిని పరిచయం చేశాడు. ఇక.. అల్లరి నరేష్ గత సినిమా నాంది సినిమాలో ఆయన నటనకి మంచి ప్రశంసలు దక్కాయి. ఇక ఇప్పుడు మరోసారి ఉగ్రం అనే మాస్ అండ్ ఎమోషనల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి ఈ సినిమా ఎలా ఉంది? ప్రేక్షకుల నుండి ఎలాంటి రెస్పాన్స్ వస్తుంది అనేది ఇప్పుడు తెలసుకుంది. హ్యూమన్ ట్రాఫికింగ్ మాఫియా పెరిగిపోతున్న సమయంలో ఆడపిల్లలు, మహిళలు వరుసగా కిడ్నాప్ అవుతూ ఉంటారు. ఈ మాఫియాకు సీఐ శివ కుమార్ (అల్లరి నరేష్) ఫ్యామిలీ కూడా బలి అవుతారు. ఇక శివ కుమార్ కి ఓ కూడా ఓ భయంకరమైన నేపథ్యం ఉంటుంది. అసలు ఈ శివ కుమార్ ఎవరు? వరుస కిడ్నాప్ ల వెనుక ఉంది ఎవరు? శివ కుమార్ ఈ మాఫియాకు ఎలా చెక్ పెట్టారు? అనేది మిగతా కథ. ఇక నటీనటుల విషయానికి వస్తే.. పోలీస్ శివ కుమార్ పాత్రలో అల్లరి నరేష్ అదిరిపోయే పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఈ సినిమా కోసం ఆయన ట్రాన్స్ఫర్మేషన్ కూడా ఆడియన్స్ ని మెప్పిస్తుంది. మరోసారి తన కెరీర్ లో గుర్తుండిపోయే పాత్ర చేశాడు అల్లరి నరేష్. ఇక నరేష్ భార్య గా మిర్నా , డాక్టర్ గా ఇంద్రజ తమ తమ పాత్రల మేరకు బాగానే నటించారు. పాత్రలు ఉన్నవి తక్కువే ఈ సినిమా మొత్తం నరేష్ చుట్టే తిరుగుతుంది. ఫస్టాఫ్ సినిమా చాలా నెమ్మదిగా సాగుతుంది.. లవ్ ట్రాక్ కూడా పెద్దగా వర్కౌట్ కాలేదు. సినిమా ప్రారంభమైన 20 నిమిషాల తరవాత నుంచి అసలు పాయింట్ ట్రాక్ ఎక్కుతుంది. ఆతరువాత వచ్చే ఇంటర్వెల్ సీక్వెన్స్ బాగుంది. మిస్టరీని సాల్వ్ చేయడం, ట్విస్టులు, థ్రిల్లింగ్ ఇన్వెస్టిగేషన్ సెకండాఫ్‌లో ప్రేక్షకుడికి కాస్త ఊరట కలిగిస్తాయి. యాక్షన్ సీక్వెన్సెస్ నెక్ట్స్ లవల్లో ఎలాన్ చేశారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగానే ఉన్నాయి. మ్యూజిక్ అండ్ బీజీఎం కూడా పర్వలేదు. ఇక మొత్తంగా చూసుకుంటే ఉగ్రం మూవీ ఒక రొటీన్ ఎమోషనల్ డ్రామా.




# షారూఖ్ జవాన్ విడుదల వాయిదా

షారుక్ ఖాన్, తమిళ దర్శకుడు అట్లీ కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'జవాన్'. చాలా గ్యాప్ తరువాత రీసెంట్ గా 'పఠాన్' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న షారుఖ్ ఖాన్.. అదే స్పీడ్ లో 'జవాన్'తో మరో హిట్ ని తన ఖాతాలో వేసుకోవాలని పక్కా ప్లాన్ తో ఉన్నాడు. అందుకు తగ్గట్టుగానే దర్శకుడు అట్లీ ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా నుండి విడులైన వీడియోకి ఆడియన్స్ నుండి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై అంచనాలు నెక్ట్స్ లెవల్ కి చేరుకున్నాయి. ఇక ఈ సినిమా జూన్ 2న హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. కానీ.. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం మేరకు ఈ సినిమా విడుదల వాయిదా పడనుందట. అది కూడా దాదాపు రెండు నెలల పాటు. దానికి కారణం ఈ సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్సెస్ ఎలాన్ చేసాడట అట్లీ. ఈ సన్నివేశాలకు సంబంధించి వర్క్ పూర్తి కావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందట. ఆడియన్స్ ఏ విషయంలోనూ డిసపాయింట్ అవ్వకుండా, వారికి ఎక్స్ట్రార్డినరీ ఫీలింగ్ ఇవ్వడానికే వాయిదా వేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. సినిమా కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడు అనే అంశంపై ఇంకా క్లారిటీ రాలేదు. బహుశా ఆగష్టులో ఈ సినిమా విడుదల ఉండవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.



# టిక్కెట్ ఇస్తే.. పోటీ

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ టికెట్ ఇస్తే.. ఆ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు రెడీ అని రంగస్థలం ఫేమ్ మహేష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. జబర్దస్త్ షోద్వారా ఫేమస్ అయిన ఈ కమెడియన్.. రంగస్థలం సినిమాలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీ చూపుని తనవైపుకి తిప్పుకున్నాడు. దాంతో జబర్దస్త్ మహేష్ కాస్తా.. రంగస్థలం మహేష్ అయిపోయాడు. ఇక అప్పటి నుంచి వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంటూ ఫుల్ బిజీగా మారిపోయాడు మహేష్.

ఇక తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మహేష్ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఇందులో బాగంగానే మహేష్ తన పొలిటికల్ ఎంట్రీపై కూడా కామెంట్స్ చేశారు. జనసేన పార్టీ గనుక తనకు టికెట్ ఇస్తే.. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. పవన్ కల్యాణ్‌ది చాలా గొప్ప వ్యక్తిత్వం అని, ఆయనతో సర్దార్ గబ్బర్ సింగ్ సినిమాలో నటించానన్నారు మహేష్.

సినిమాల పట్ల తనకున్న ఇష్టంతో ఈస్ట్ గోదావరి నుండి హైదరాబాద్ వచ్చానని, ఆ సమయంలో చేతిలో ఒక్క రూపాయి కూడా ఉండేది కాదని, తన తండ్రి చనిపోతే అంత్యక్రియలు చేయడానికి కూడా తన దగ్గర డబ్బులు లేవని, ఈజీవితం ఎందుకు అని విరక్తి కలిగింది అన్నారు మహేష్. ఇక సుకుమార్ గారి వల్ల.. ప్రస్తుతం తాను సినిమాల్లో నటిస్తూ.. లైఫ్‌ను లీడ్ చేస్తున్నాను అన్నారు. తన ఊరిలో పవన్ కల్యాళ్ అభిమానుల ఎక్కువగా ఉన్నారని. జనసేన కోసం స్థానికంగా పవన్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు చాలా కష్టపడుతున్నారని మహేష్ తెలిపారు. దేవుడి దయ వల్ల పార్టీ తరపున తనకు పోటీచేసే ఛాన్స్ వస్తే కచ్చితంగా నిలబడతానన్నారు. ఇప్పుడు మాత్రం తన ఆసక్తి మొత్తం సినిమాల మీదే ఉందని మహేష్ వివరించారు. ప్రస్తుతం మహేష్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



PRINTED AND PUBLISHED BY V NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com